కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని గడిగోరి బావి వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ ఎక్కువగా ఉండి నడవడంలేదని కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు కోరారు. ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో వరి పంట ఎండిపోతున్న సందర్భంగా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక లోడు వల్ల ట్రాన్స్‌ఫార్మర్ నడవడంలేదన్నారు. దీంతో రైతుల పొలాలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చౌడబోయిన నరసయ్య, చంద్రయ్య, అంజయ్య ,ఐలయ్య, కనకరాజు, పోచయ్య, శ్రీను, మహేష్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 09 మార్చి 2023

నాయీ బ్రాహ్మణ కిట్లు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో చుట్టుపక్కల ప్రాంతాల నాయీబ్రాహ్మణ కులస్తులకు బిర్లా ఫౌండేషన్ చైర్మెన్ బిర్లా అయిలయ్య కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అంతట అన్ని వర్గాల వారిని ప్రోత్సహిస్తూ ఆర్థికంగా తోడ్పడుతూ అందరికీ అందుబాటులో ఉంటున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,బాకీ లక్ష్మి రా మల్లయ్య ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మధు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, వెంకటేష్, కృష్ణమూర్తి ,శ్రీనివాస్ ,మురళి, చందు, జహంగీర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య అన్నారు.బుధవారం మండలపరిధిలోని మోడల్‌స్కూల్ అనంతారంలో నిర్వహించిన టెన్త్, ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు. అనంతరం టెన్త్, ఇంటర్ సెకండియర్ విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా, ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఆటో బోల్తా కొట్టి ముగ్గురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. సూర్యాపేటకు వెళ్తున్న ఆటో గేదె ఎదురుగా రావడంతో దాన్ని తప్పించబోయి బోల్తా కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది సునీత, సుజాత, ధనమ్మలు ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఆటో బోల్తా కొట్టగా ముగ్గురు సిబ్బందికి స్వల్ప గాయాలవగా చికిత్స నిమిత్తం ఆంబులెన్సులో సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్
- జిరాక్స్ సెంటర్ల మూసివేతకు చర్యలు
- అదనపు కలెక్టర్ భాస్కరరావు



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 14915 మంది,రెండవ సంవత్సరం 15761 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు.గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు రూట్‌మ్యాప్ రూపొందించుకొని బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాల సంబంధిత రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు తెలిపారు. పరీక్షా పత్రాలు ఓపెన్ చేయడం,సీల్ వేయడం ప్రక్రియ వీడియో, సీసీ కెమెరాల సర్వే లెన్స్‌లో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్,జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఇస్మాయిల్,భాను నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణలో మహిళలకు సముచిత గౌరవం

- గవర్నర్ అంటే గౌరవం
- రాజకీయంగా కక్ష సాధింపు ధోరనితోనే ఎమ్మెల్సీ కవితకి నోటీసులు
- విలేకర్ల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత గౌరవ లభిస్తుందని శాసనమండలి చైరెమ్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్‌లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతిగా, బాలికల చదువుల కోసం గురుకుల పాఠశాలు, కాలేజ్‌లను ఏర్పాటు చేశారన్నారు.మహిళ దినోత్సవం సందర్భంగా పలు పీహెచ్‌సీ కేంద్రాల్లో కేవలం మహిళల కోసమే క్లినిక్‌లను, ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి ఈడీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు రాజకీయంగా కక్ష సాధింపు ధొరనితోనే ఎమ్మెల్సీ కవిత కి నోటీసులు ఇచ్చారని తెలిపారు.చట్టాలను తన చుట్టాలుగా మార్చుకొని ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులు పెట్టె ఆలోచనను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హితవు చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో రాజకీయ పదవుల్లో మహిళలకు రిజర్వేషన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ కోసం అద్భుతమైన చర్యలు తీసుకున్నారని, తెలంగాణలో అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టడంలో పోటీ పడుతున్నాయి అన్నారు. గవర్నర్ అంటే గౌరవం ఉందని, కానీ చిన్న చిన్న విషయాల్లో కూడా ఆరోపణలు చేయడం సరిగా లేదన్నారు.

అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి అద్భుతంగా ఉందని తన ప్రసంగంలో చెప్పిన గవర్నర్, బయట మాత్రం విమర్శలు చేయడం సహేతుకంగా లేదన్నారు. తెలంగాణ లో నేడు పలు రాజకీయ పార్టీల వ్యవహారం ఆక్షేపణీయంగా ఉందని, రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. విపక్ష నాయకులు రాబోయే యువతరంకి ఏం సందేశం ఇస్తున్నారో అర్థం కావడం లేదని, నాయకుల భాష హుందాగా ఉండాలని, కాంగ్రెస్ నాయకులు బూతు పురాణాలు ఎత్తుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ పరుష పదజాలలతో కూడిన విమర్శలతో రాజకీయ విలువలను దిగజార్చడంతోపాటు తమను తాము ప్రజల్లో పలుచన చేసుకుంటున్నారని విమర్శించారు.

సీఎం కేసీఆర్‌తోనే దేవాలయాలు అభివృద్ధి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

వందేళ్ల చరిత్ర కలిగిన శ్రీ అలివేలు మంగ సమేత పద్మావతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని,సీఎం కేసీఆర్‌తోనే దేవాలయాల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం బండమీదిచందుపట్ల గ్రామంలో గుట్టపై వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి అధ్యయనోత్సవ కల్యాణమహోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవాలయాలకు పూర్వ వైభవం సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ దేవాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.గతంలో చందుపట్ల గ్రామంలో దేవాలయబ్రహ్మోత్సవాలు కొద్దిమందే నిర్వహించేవారన్నారు.ప్రస్తుతం ఊరంతా కలిసి స్వామివారి కల్యాణం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.వెంకటేశ్వరస్వామి నూతన దేవాలయ నిర్మాణానికి దేవదాయశాఖ తరపున రూ.50 లక్షలు కేటాయించామని వెల్లడించారు.రూ.10 లక్షలతో గుట్టపైకి సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నాలుగేండ్లుగా వరుసగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవ్వడం సంతోషాన్నిస్తుందని తెలిపారు.ఆలయ పూజారులుహోమం, బలిహారణం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ, ఎంపీపీ కుమారిబాబునాయక్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు,సర్పంచ్ బోయిల కృష్ణ,ఉపసర్పంచ్ కృష్ణ, దేవాలయ కమిటీ చైర్మెన్ ముద్దా వెంకన్న, కమిటీ సభ్యులు పూర్ణచంద్రరావు, సిగ శ్రీను, వీరస్వామి, కలగాని వెంకన్న, శోభన్, కృష్ణ, పురోహితులు లక్ష్మీ నర్సింహాచార్యులు, నాగరాజు ఆచార్యులు, శ్రవణ్‌కుమార్ ఆచార్యులు, పిల్లిశ్రీను, రవి, గుద్దేటి చిన్నవెంకన్న, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్, లచ్చిరాంనాయక్, ఊట్కూరిసైదులు, హాముడా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అనేక కార్యక్రమాలు చేపట్టిందని, మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. మార్చి 8 తేదీ బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వడ్డీ రాయితీ నిధుల పంపిణీ కార్యక్రమం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు, వారి ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బీబీనగర్, గుండాలలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. మహిళలు సమైక్యంగా, సమన్వయంతో ఉంటేనే తమ హక్కుల సాధనకు మార్గం ఏర్పడుతుందన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించుకున్నట్టు తెలిపారు. వడ్డీ రాయితీ నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించుకున్నట్టు తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ నిధుల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గాలకు చెందిన వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, జిల్లా మహిళా మండలి సమాఖ్య సభ్యులు, ఎపీఎంలు, విఓఎ లు, డీపీఎంలు, సిసి లు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణించాలి

- ఎస్పీ కె.అపూర్వరావు
- షీటీమ్ వారి అధ్వర్యంలో 3.2కె రన్

నవతెలంగాణ -నల్లగొండ



మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణించాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా షీ టీమ్ అధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎన్‌టీఆర్ విగ్రహం,శివాజీ నగర్,చందమామ టవర్స్, బస్ స్టాండ్ మీదిగా క్లాక్ టవర్ వరకు 3.2కె రన్‌ను ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు పట్టం కట్టే ఒక సరికొత్త థీమ్ తో ప్రతి సంవత్సరం మహిళల గొప్పతనాన్ని తేటతెల్లం చేస్తుందని పేర్కొన్నారు. గతేడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం వివక్షను బద్దలు కొట్టి లింగసమానత్వాన్ని పెంపొందించండి అనే థీమ్ తో నిర్వహిస్తే, ఈ సంవత్సరం లింగ సమానత్వం మాత్రమే కాదు ప్రతి చోట మహిళలతో కూడిన సమ్మిళిత ప్రపంచాన్ని సృష్టించడాన్ని ప్రచార థీమ్ గా నిర్ణయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం జిల్లాలో షీ టీమ్ ,బరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులు పెడితే ధైర్యంగా షీటీమ్ బృందాలకు గానీ డైయల్ 100 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద్ రావు,డిఎస్పీ లు నరసింహ రెడ్డి,సురేష్, సిఐ లు రాజశేఖర్ గౌడ్, రౌతు గోపి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీను, ఆర్ఐలు నరసింహ చారి, స్పర్జన్రాజ్,శ్రీను, సంతోష్,హరిబాబు,యస్.ఐ లు రాజశేఖర్ రెడ్డి,కళ్యాణ్ రాజ్ రాజీవ్,మహిళా అధికారులు మమత,శ్రావణి,విజయ, పోలీస్ కళా బృందం మరియు సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

డయాలసిస్ సౌకర్యంతో పేషెంట్లకు ప్రభుత్వం కొండంత అండ

నవతెలంగాణ-కోదాడరూరల్

డయాలసిస్ సౌకర్యంతో పేషెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండ అని శాసనసభ్యుల బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా మంజూరైన డయాలసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం కొండంత అండ ఇస్తున్నదన్నారు.రోగం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ప్రజల్లో ఎక్కువ బీపీ షుగర్ వస్తున్నాయి. ప్రాథమిక దశలో గుర్తించి మందులు ఇస్తున్నదన్నారు.పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్నదన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోని అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో వైద్యశాలలో సమస్యలన్నీటిని పరిష్కరిస్తామన్నారు. ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు సిబ్బంది పోస్టులు భర్తీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా అసంక్రమిత వ్యాధుల డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి,వైద్యశాల సూపరింటెండెంట్ రజిని, డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ సురేష్,డాక్టర్ నారాయణ, డాక్టర్ భావసింగ్,నాయకులు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, బీఆర్ఎస్ అధ్యక్షులు చందు నాగేశ్వరావు, కౌన్సిలర్లు మేధర లలిత, షేఫీ, గుండెల సూర్యనారాయణ, బెజవాడ శ్రవణ్, షేక్‌మదార్, కోఆషన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం, డీసీసీబీ డైరెక్టర్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ఏప్రిల్‌లో ట్రయల్ రన్

- తనపై నమోదైన కేసును కోర్టులోనే తేల్చుకుంటా
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



లక్ష ఎకరాలకు సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కు ఏప్రిల్ మొదటి వారంలో ట్రయల్ రన్ నిర్వహిస్తారని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రజత్ కుమార్ హామీ ఇచ్చినట్లు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు .హెూటల్ వివేర లో బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పై రివ్యూ నిర్వహించినట్లు చెప్పారు. ఎల్‌ఎస్‌సిఎస్ ఎల్‌బిసి సొరంగం మార్గాన్ని పూర్తి చేయాలని గతంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు లేఖా రాసినట్లు పేర్కొన్నారు. గతంలో అనివార్య కారణాలవల్ల ఆగిపోయిన ప్రాజెక్టు పనులను తిరిగి పునరుద్ధరించారని ఈ ప్రాజెక్టు పూర్తి అయితే. ప్రతి సంవత్సరం 160 - 200 కోట్ల కరెంట్ బిల్లులు అవుతున్నాయి ,అది ఆదావుతుందని ఆరోజు ప్రాజెక్టును సాంక్షన్ చేపించాను అని చెప్పారు. ప్రాజెక్టు కాలువలు కూడా పూర్తి చేయటం జరుగుతుంది కనుక, అలాగే మొదలైతే నకరేకల్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, నల్లగొండ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అలాగే శాలిగౌరారంలో 5 వేల ఎకరాలకు ,మునుగోడు లో ఉన్న పెద్ద చెరువుకి నీరు, నార్కట్ పల్లి పెద్ద చెరువుకు నీరు అందుతుందని పేర్కొన్నారు.. తనపై నమోదైన కేసును కోర్టులోనే తేల్చుకుంటా జఇటీవల జరిగిన పరిణామాలతో.తనపై నల్లగొండలో నమోదైన కేసును కోర్టులోనే తేల్చుకుంటా, న్యాయస్థానంపై న్యాయమూర్తులపై తమకు ,గౌరవం ఉంది, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియా వచ్చాకే భయం, గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్టుగా చేస్తున్నారు. అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి కొంపెల్లి సైదులు సర్పంచ్‌లు మాదాసు చంద్రశేఖర్ మల్లేష్ ,నూకల శంకర్ ,చిట్యాల మండలం అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, వడ్డే భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు పోలీస్ స్టేషన్ ను బుధవారం యాదాద్రి డీసీపీ ఎం.రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. కానిస్టేబుళ్ల ఫిట్నెస్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, సిబ్బంది కిట్ల వాడకం తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో పెట్రోలింగ్ ఏ విధంగానిర్వహిస్తున్నారని, దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని, సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు నేరస్తులు,రౌడీ షీటర్ల సమాచారం పై ఆరా తీశారు. సిబ్బంది పనితీరు, క్రైం రివ్యూ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇయర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మోత్కూరు స్టేషన్ ను తనిఖీ చేసినట్టు తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పని సరిగా ఉండాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేస్తామన్నారు. రామన్నపేట పోలీస్ సర్కిల్ దూరమవుతుందని, మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలతో మోత్కూరును పోలీస్ సర్కిల్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడగ్గా అది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని తెలిపారు. సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట రామన్నపేట సీఐ మోతీరాం, ఎస్ఐ వి. జానకిరాంరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేల కనుసన్నల్లో రేషన్ బియ్యం దందా



- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలలో రేషన్ అక్రమ బియ్యం దందా ఎమ్మెల్యేల కనుసన్నల్లో యథేచ్ఛగా నడుస్తుందని నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొనతం పెద్ద వెంకటరెడ్డి అనారోగ్య కారణాలతో సోమవారం రాత్రి మృతి చెందారు.బుధవారం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో వెంకటరెడ్డి నివసంలోఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ పథకం పథకం ద్వారా కేజీ 30 రూపాయలు ఖర్చు పెట్టి పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం బియ్యం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలలో మాత్రం రేషన్ దారుల దగ్గర నుండిదగ్గర నుండి కేజీ 5 రూపాయలకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసి బీర్, కోళ్ల ఫారం కంపెనీలకు అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కొనతం చిన్నవెంకటరెడ్డి, పాలకవీడు ఎంపీపీ భూక్యాగోపాల్, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్,రణపంగ నాగయ్య, కటికం రమేష్, సుందరి నాగేశ్వరావు, మంజునాయక్‌రాచకొండ అజయ్, పాండునాయక్, కృష్ణారెడ్డి, మచ్చ శ్రీను, గజ్జల కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that of **CHADALA JOSHUA S/O.CHADALA NAGABHUSHANAM** aged about 31 years, Occ. Employee Resident of H.No. 3-11-102/27, New Bhavani Nagar, Mallapur, Kapra, Ranga Reddy has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to CHADALA JOSHUA S/O.CHADALA NAGABHUSHANAM and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot bearing Nos. 40/3, 40/4 & 40/5, in Sy.Nos. 196/E1, 225/A1, 225/AA & 225/E1, admeasuring 240 Sq.Yds., situated at "YADADRI VANAM", Ikkurthy Village & G.P., Mootakondur Mandal, Yadadri Bhuvanagiri Dist., and bounded by: (Consting of 3 Plots: i.e. each plot consists 80 Sq.Yds.,)
NORTH: Plot No.40/2
SOUTH: Plot No.40/6.
EAST: 25' Wide Road
WEST: Plot Nos.40/14, 40/13 and 40/12.

By
R. VENKATESHWAR RAO
ADVOCATE
5-3-29, Ramalayam Temple
Kukatpally, Hyderabad-500 072
Call: 8519985749, 9291093566

PUBLIC NOTICE

The General public are hereby informed that Pertains to **Smt. DAMA BHARATHI W/o. Sri. DAYANAND** aged about 57 years, Occ: House Wife, R/o. H. No. 6-187, Bibinagar Village and Mandal, Nalgonda District, Telangana State., has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. DAMA BHARATHI and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House Bearing No. 6-187 on Plot Bearing No. 3 (Residential Zone), in Survey No. 589, admeasuring an extent of 260 Sq. yds., or equivalent to 217.40 Sq. mts., Situated at Bibinagar Villag and Mandal, present Yadadri-Bhongir District, the then Nalgonda District, Regn. Sub-Dist: Bibinagar, Regn. Dist: Nalgonda, G.P. Bibinagar, M.P.P. Bibinagar, Z.P.P. Nalgonda, Telangana State and bounded by: NORTH: Neighbour's Plot, SOUTH : 20' Wide Road, EAST: Plot No.2 of Dr. Ramesh, WEST: Plot No. 4 of Sankuri Kishtaiah,

S.SRINIVAS RAO
ADVOCATE
H.No.2-19-79/A/10/A, Balaji Enclave
Extn, East Kalyanpur, Uppal,
Hyderabad - 500 039.
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri. CHILUGURI SAMIYAL S/o. Sri. CH.BIKSHAPATHI** aged about 41 years, Occ: Business, R/o. H. No. 7-220, Ghatkesar, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. CHILUGURI SAMIYAL and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot Bearing No. 7, admeasuring an extent of 490 Sq. yds., or equivalent to 409.64 Sq. mts., in Survey No. 520/1, Situated at Bibinagar Village and Mandal, Yadadri Bhongir District, Regn. Sub-Dist: Bibinagar, Regn. Dist: Nalgonda, G.P. Bibinagar, in Block No.6, (Sai Baba Temple area), Telangana State and bounded by: NORTH: 30' Wide Road, SOUTH: Neighbour's Land, EAST: Vendor's Land (M/s. Sri Rishidhari Infra Projects), WEST: Plot No.8.

S.SRINIVAS RAO
ADVOCATE
H.No.2-19-79/A/10/A, Balaji Enclave
Extn, East Kalyanpur, Uppal,
Hyderabad - 500 039.
Cell: 9948104019

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Chilukuri Aravind, S/o Chilukuri Sudhakar, Aged about 39 Years, Oce: Business, R/o H-No:- 6-72/1, Ibrahimpatnam Dak Banglow X Road, Ibrahim Patnam, Ranga Reddy District, Telangana State has approached M/s Shriram Finance Ltd, Ameerpet Branch, Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Mr. Chilukuri Aravind, S/o Chilukuri Sudhakar and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of the Plot bearing No. 146 in Residential Zone in Sy.No. 52/P and 53/P admeasuring 225.0 Sq.Yds or equivalent to 188.14 Sq.Mtrs, Situated at Kokkirala Gouraram village, Bothya Thanda Gram Panchayat, Chintapalli Mandal, Nalgonda District, Telangana State, and Bounded as Follows:-
North : 40'0 Wide Internal Road
South: Plot No. 145
East : 33'0 Wide Internal Road
West : Plot No. 147

For NOMOS VISTAS, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



వాడపల్లిలో ఎస్పీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని వాడపల్లిలో శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి వారి దేవాలయంలో ఎస్పీ అపూర్వరావు దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, సీఐ, వాడపల్లి ఎస్సై రవి కుమార్, ఆలయ చైర్మెన్ సిద్దయ్య, బుజ్జి ,బుల్లెట్ ఆనంద్ తది తరులు పాల్గొన్నారు.



దామరచర్ల తహసీల్దార్‌గా గణేష్

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల తహసీల్దార్‌గా జి.గణేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. చండూర్ తహసీల్దార్‌గా పని చేస్తున్న ఆయన బదిలీపై దామరచర్ల తహసీల్దార్‌గా వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంది సేవలు అందించనున్నట్టు చెప్పారు.



మహిళలు అన్నిరంగాల్లోనూ రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.పతాంజలి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అవంతిపురం వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవం నిర్వహించారు.ఆశ్రమంలోని వృద్ధ మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని,దానిని రూపుమాపాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించి దేశాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కావాలని కోరారు.మహిళలు సృష్టికి మూలమని, అలాంటి మహిళలపై నేటికి అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాపోయారు.మహిళా చట్టాలు పకడ్బందీగా అమలు చేయకపోవడంతో మహిళలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు.మహిళా లోకం ఏకమై హక్కుల సాధనతో పాటు సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మోహన్‌రెడ్డి, అనంతరెడ్డి, అఖిల్‌రెడ్డి, యోగా నిర్వాహకులు లక్ష్మయ్య, రారయ్య, కేవీ.సూర్యారావు, ఎస్.గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం
శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ కలెక్టరేట్ :భారతీయ సమాజం లో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి కలిగి ఉన్నట్లు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ సమావేశం మందిరంలో నల్లగొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి పుట్టుకతోనే మొదటగా పలికే పదం అమ్మ అని అన్నారు. అమ్మగా జన్మనిచ్చి తల్లిగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. అంతేగాక ఒక తల్లిగానే గాక, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారని వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ మహిళా,శిశు, ది వ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా శిశువులు,తల్లులు,వృద్ధులకు మానవతా దృక్పథంతో మంచి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి



చిట్యాలలో..

సుభద్ర మాట్లాడుతూ ఈ సంవత్సరం సాంకేతిక ఆవిష్కరణలు లింగ సమానత్వం అనే థీమ్ తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, హాలియా మున్సిపల్ చైర్మన్ పార్వతమ్మ ఎంపీపీ శ్రీదేవి, జడ్పిటిసి ప్రవీణ, మాలే శరణ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఎస్పీ జిల్లా కార్యాలయంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోసు కొండ కవిత ,జిల్లా ఇన్‌చార్జిలు ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, జనరల్ సెక్రెటరీ కత్తుల కాన్సీరామ్, మైనారిటీ కన్వీనర్ చాంద్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, నియోజకవర్గ ఇన్చార్జి పోలేపల్లి రాజేష్, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలతో పాటు హక్కుల కోసం పోరాడాలి

నల్గొండ :బాధ్యతలతో పాటు హక్కుల కోసం పోరాడాలనిగజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లలితా దేవి, వెంకటమ్మ అన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ జిల్లా మహిళా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో యూపీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారాలను, బాలికలపై జరుగుతున్న లింగ వివక్షను ఖండించారు.



మిర్యాలగూడలో...



నకిరేకల్‌లో...

అనంతరం ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. మహిళా సభ్యురాలు సిహెచ్. అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర మహిళా సభ్యురాలు సరళ , జిల్లా ఉపాధ్యక్షులు బి. అరుణ , సీనియర్ మహిళా ఉపాధ్యాయులు వాణిశ్రీ , జిల్లా కార్యదర్శి రమాదేవి , యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కే. మమతా , సంధ్య, సంతోష, లూసి మేరి, నిర్మల, సౌమ్య, సంతోషని తదితర మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు చీరల పంపిణీ

చిట్యాలటౌన్ : అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపాలిటీలోని ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు, పారిశుధ్య కార్మికులకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపనచైర్మెన్ వేముల వీరేశం సహకారంతో చీరలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాటం వెంకన్న , మండల కోఆర్డినేటర్ అదెల లింగారెడ్డి గారు, వెలిమినేట్ సర్పంచ్ దేశాబోయిన మల్లమ్మ, బట్టు ఐలేష్,ఏర్పుల పరమేష్ కుక్కల నవనీతమోహన్, జిట్టాభిక్షం,తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా చిట్యాల పట్టణంలోని సామ పాపిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పొదుపు సంఘాలకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిట్యాల మండలంలోని 549 పొదుపు సంఘాలకు 3కోట్లా 56 లక్షలా 68 వేల రూపాయల వడ్డీ రాయితీ నిధుల పంపిణీ చేశారు. మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులకు సన్మాన సన్మానించారు. ఈ



డిండిలో...

కార్యక్రమంలో ,మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే నరసింహారెడ్డి ,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జమాండ్ల జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

నకిరేకల్ :టీఎస్‌యుటీఎఫ్ నకిరేకల్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని సమానత్వంతో కూడిన మహిళా సాధికారత అనే అంశంపై మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శ్రీ వైద్య నిపుణురాలు రాపోలు మంజుల, జిల్లా మహిళా కన్వీనర్ చింత మల్ల వరలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్,శాలిగౌరారం,కేతేపల్లి మహిళా నాయకులు శ్రీలత, సైదమ్మ, యశోద, ఆర్.రేణుక, దేవయాని జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, నకిరేకల్ మండల శాఖ అధ్యక్షులు టి.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,శాలిగౌరారం, కేతేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం.డి.రఫీ,ఎ.శంకర్,బి.మధు,ఆర్.రఘు,జి.భద్రయ్య,పి.జయసాగర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పేద దళిత మహిళా కళాకారులు సుమారు 30 మందికి టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో డప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్నమాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, కందగట్ల వాసు , యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , నల్గొండ సాయి , నల్గొండ మహేష్ , చెరుపల్లి సైదులు , వంటెపాక సతీష్ పాల్గొన్నారు.

మహిళల పురోగమనంతోనే దేశాభివృద్ధి సంపూర్ణం
మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

మహిళలు అన్ని రంగాలలో పురోగమించినప్పుడే దేశ అభివృద్ధి సంపూర్ణమవుతుందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గీతా మందిరంలో సుమారు 5000 పైచిలుకు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విభిన్న రంగాలలో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారి శక్తిని చాటుతున్నాయని కొనియాడారు మహిళా శక్తిని చాటే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్
ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి :మహిళల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నార్కట్ పల్లి పట్టణ శివారులో గల



నకిరేకల్‌లో...

బొబ్బలి వనజా అనంతరెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన హాజరై మహిళా పొదుపు సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు . అనంతరం మహిళ ప్రజా ప్రతినిధులకు ఉద్యోగులకు ఐసిడిఎస్ వైద్య, సమ భావన సంఘాల ఉద్యోగులకు ప్రవేట్ పాఠశాలల టీచర్లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య మండల అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరి గౌడ్ సెర్ప్ ఏపిఎం డాక్టర్ శ్రీనివాస్, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి సైదులు బొక్క కనకమ్మ ఉంద్రా భాగ్యమ్మ, కనుకు అంజయ్య , మహిళా సర్పంచులు దూదిమెట్ల స్రవంతి బద్దం వరలక్ష్మి ఈదా మాధవి, సరిత, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, వైద్యాధికారి సారా సుల్తానా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంజలి, సరిత, సర్పంచులు మాదాసు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ డాక్టర్లకు సన్మానం

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జనయేతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని సుశ్రుత గ్రాముల వైద్యుల సంఘం భవనంలో జనయేతీ ఫౌండేషన్ వ్యవస్థాపికులు మునీర్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీలు కంబాల శివలీల, రేణుక , మణి కుమారి , శోభా , రేణుక , లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనయేతీ ఫౌండేషన్ అధ్యక్షులు గాద నరసింహ, ద్రోణాచారి, హుస్సేన్, రాము పాల్గొన్నారు.

దేవరకొండ : మహిళల సంక్షేమంలో, స్వా వలంబన, సాధికారత, కోసం తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.పట్టణములోని సాయిశివగార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, ఎంపీపీలు నల్లగాజు జాన్‌యాదవ్, వంగాల ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీలు మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్,కంకనాల ప్రవీణ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్‌ఎంపీపీలు ఆర్వపల్లి సరిత నరసింహ, జి. పుల్లమ్మ, తిరందాస్ కృష్ణయ్య ,మాధవరం



నల్లగొండలో...



నిడమనూరులో..

శ్రీనివాసరావు ,వల్లపు రెడ్డి ,తుమ్ నాగార్జున రెడ్డి, టీబీఎన్ రెడ్డి ,దేవేందర్ నాయక్, తస్కిన్ సుల్తానా, పొన్నబోయిన భూదేవి సైదులు, మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, నిర్మల, కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్. కల్లమ్మ జయలక్ష్మి, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డిండి : రాష్ట్రంలోని ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. డిండి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ అస్పత్రిలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎటి రాధికకృష్ణ, వెంకటయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కృష్ణకుమారి, మండల ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారి శైలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిడమనూరు : .మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మండలకేంద్రంలోని బాలాజీఫంక్షన్‌హాల్‌లో వేడుకలు నిర్వహించారు.సభ అనంతరం నియోజకవర్గవ్యాప్తంగా డ్వాక్రా మహిళలను సన్మానించారు.స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరైన రూ.235 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు, పీడీ రాజ్‌కుమార్, ఎంపీపీ బొల్లం జయమ్మ, నిడమానూర్ మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి,ఎంపీపీ సలహాదారుడు బొల్లం రవి, మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, వైస్‌చైర్మెన్ మెరుగు రామలింగయ్య,ఎస్సీసెల్ మండలఅధ్యక్షుడు



నల్లగొండలో...



దేవరకొండలో...

అలంపల్లి నరేష్ పాల్గొన్నారు.



కల్లు గీత కార్మికుల పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కల్లుగీత కార్మికుల పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు.కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికై మార్చి 15 నుండి 25 వరకు జరిగే పరిరక్షణ పాదయాత్ర సన్నాక సమావేశం బుధవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్‌లో కొండా వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు గీతన్న బంధు ఇవ్వాలని కోరారు.560 జీవోను కొనసాగించి ప్రతి సొసైటీకి ఐదెకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.తాటి, ఈత, ఖర్జూర హైబ్రిడ్ వంగడాలను అందించి వాటికి పోషణకు తగిన రక్షణ తీసుకోవాలని సూచించారు.కల్లుగీత కార్మికులకు పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధన లేకుండా గీత కార్మికులందరికీ ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.మెడికల్ బోర్డు నిబంధన తొలగించి పాత పద్ధతిలోనే కొనసాగించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో నీరా కేఫ్ ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు,గౌడ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు గుండు శ్రీరాములు, సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, కొప్పుల అంజయ్య బొడ్డుపల్లి లక్ష్మి, కొప్పుసైదులు, అంతటి రాములు, శ్రీరాములు, బుచ్చిరాములు, సత్తయ్య, శీలంసత్యనారాయణ, భూపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ను 25లోగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



యాసంగి 2021 -22 సీజన్ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి.యం.అర్) ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో పౌర సరఫరాల శాఖ, ఎఫ్ సి ఐ , రైస్ మిల్లర్ల తో యాసంగి సీజన్ 2021-22 పెండింగ్ సి.యం.అర్ డెలివరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2021 -22 సీజన్‌కు సంబంధించి 3,27,653 మెట్రిక్ టన్నులకు గాను 2,86,101 మెట్రిక్ టన్నులు సి.యం.అర్ డెలివరీ చేయగా 'ఇంకా 4155 2 మెట్రిక్ టన్నుల పెండింగ్ వున్నట్లు తెలిపారు. ఈ నెల 25 లోగా పెండింగ్ సి.యం.అర్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల డిఎం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పున్న కైలాష్‌ను అరెస్టు చేయాలని స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీసీ నేత పున్న కైలాష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నల్లగొండ చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి ఎస్సై బొడిగె రామకృష్ణ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్ ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి సైదులు సర్పంచులు మాదాసు చంద్రశేఖర్ నూకల శంకర్ మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణలతోపాటు మరో 50 మంది పాల్గొన్నారు.

సన్మానాలతో గ్రామపంచాయతీ మహిళా సిబ్బందికి కడుపు నిండదు

చిట్యాల :చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది జీతాలు రాక ఇల్లు గడవడమే కష్టంగా ఉందని వెలిమినేడు ఎనిమిదో వార్డ్ మెంబర్ మల్లం మహేష్ అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంతట సంబరాలు జరుగుతున్న వేళ గ్రామపంచాయతీ మహిళా సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా సకాలంలో స్పందించి పంపకపోవడంతో గత మూడు నెలలుగా జీతాలు ఆగిపోవడంతో వారు ఇల్లు గడవడం కష్టంగా మారిందన్నారు. దానిని పట్టించుకోకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రచార ఆర్భాటాల కోసం సన్మానములు చేయడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా సిబ్బంది జీతాలను ఇవ్వాలన్నారు. వెంటనే జిల్లా పంచాయతీ అధికారి స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు రెగ్యులర్ గా వచ్చే విధంగా చూడాలని తెలిపారు.



ఎంత సేవ చేసినా గుర్తింపు దక్కలేదు

- బాధతోనే పార్టీకి గుడ్ బై...
- విలేకర్ల సమావేశంలో చకిలం అనిల్‌కుమార్


నవతెలంగాణ-నల్గొండ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి 22 ఏళ్లుగా పార్టీకి వివిధ బాధ్యతలలో సేవలందించి పార్టీ అభివృద్ధికి ఎంత సేవ చేసినప్పటికి తనకు సీఎం కేసీఆర్ నుంచి తగిన గుర్తింపు దక్కలేదన్న బాధతోనే పార్టీకి రాజీనామా చేసినట్లుగా బీఆర్ఎస్ సీనియర్ నేత అనిల్ కుమార్ ప్రకటించారు. బుధవారం సాయంత్రం నల్గొండలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన రాజీనామా లేఖను విడుదల చేశారు.రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా సీఎం కేసీఆర్ కు, వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్‌లకు పంపిస్తున్నట్లుగా తెలిపారు. 2001 నుండి 2004 వరకు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా, 2004 నుంచి 2009 వరకు రాష్ట్ర కార్యదర్శిగా, 2014 వరకు నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా సీఎం కేసీఆర్ తనకు అప్పగించిన బాధ్యతలన్నీ విజయవంతంగా పూర్తి చేశానన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో, వివిధ ఎన్నికల్లో పార్టీ విజయాల సాధనలో కీలక భూమిక పోషించానన్నారు.నల్గొండలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ తొలి వార్షికోత్సవం సభలు మొదలుకుని ఉద్యమ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రొఫెసర్ జయశంకర్ కు రాజీనామాలు అందించిన నల్గొండ నాగార్జున కళాశాల సభను, ఎంపీగా కరీంనగర్‌లో కేసీఆర్ గెలుపు పిదప నల్లగొండలో నిర్వహించిన విజయోత్సవ సభ ఏర్పాట్ల తో పాటు పల్లెబాట, శిక్షణా తరగతులు వంటి పార్టీ కార్యక్రమాలను కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వ్యయ ప్రయాసలతో విజయవంతం చేసి పార్టీ కోసం, రాష్ట్ర సాధన ఉద్యమం కోసం పనిచేశానన్నారు. 2018 నుండి పలుసార్లు ఎమ్మెల్సీ పదవుల భర్తీ జరిగినా కేసీఆర్ తనకి ఎమ్మెల్సీ ఇవ్వలేదని, తాజాగా ఖాళీ అయిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లోనైనా అవకాశం ఇస్తారని ఆశించినప్పటికీ మరోసారి నిరాశ ఎదురైందన్నారు.తెలంగాణ కోసం కొట్లాడి జైళ్ల పాలై, ఆస్తులు నష్టపోయిన తన వంటి ఉద్యమకారులకు బిఆర్ఎస్ లో ఎలాంటి పదవులు, గౌరవం దక్కకపోవడం బాధాకరమన్నారు. కార్యకర్తలు, అభిమానులతో చర్చించి భవిష్యత్తులో ఏ పార్టీలో చేరాలన్న నిర్ణయాన్ని వెల్లడిస్తానన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కన్నారావు, పల్లె రంజిత్ కుమార్, లింగస్వామి, జాకటి ఆనంద్, వెలుగోటి శ్రీనివాస్, కంచర్ల సోమేశ్ రెడ్డి, నామిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్లలోని పదో వార్డులో రూ.20 లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణపనులకు బుధవారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు,బీసీ సెల్ మండల అధ్యక్షులు ఎల్లాల నాగయాదవ్, ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి కుర్రి కాశయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షం,వార్డు సభ్యులు బానోతు హుస్సేన్లీబాబ్లా, కాటాల జ్యోతిలింగరాజు, బైరినాగయ్య,కొత్తూరు వెంకన్న,పాతకోటినాగులు, కుక్కలరమణా సైదులు, బుడిగనాగులు, గొట్టంప్రకాష్, శ్రీను,జవ్వాజిసైదులు, సూరజ్,శేఖర్, పులిలచ్చయ్య, బొమ్మకంటి బాలనాగయ్య,అంజయ్య, ఘంటసాల శ్రీను,జవ్వాజి, మట్టపల్లి,నర్సింహారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

గురువారం 09 మార్చి 2023

పదో తరగతి విద్యార్థులకు పరీక్షసామగ్రి పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూర్బా పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి, ప్యాడ్స్, పాఠశాల లైబ్రరీ కొరకు భారత రాజ్యాంగం, తెలంగాణ రైతు చట్టమును కాంగ్రెస్ నాయకులు, తుంగతుర్తి బార్ అసిస్టెంట్ జ్ఞాన సుందర్ బుధవారం అందజేశారు.అదేవిధంగా తొండ, జలాల్పురము, వెలిశాల, గుండెపురి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్స్ ప్రతి స్కూలుకు భారత రాజ్యాంగాన్ని వాళ్ళ లైబ్రరీ కోసం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





అధికారులపై చర్యలు తీసుకోవాలి

- కార్యక్రమానికి పిలిచి అవమానించారని ఆవేదన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మహిళలను గౌరవించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే పెన్‌పహాడ్ జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యకు అవమానం ఎదురైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ పథక ప్రారంభాన్ని వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా డాక్టర్ తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించగా తాను సకాలానికి హాజరయ్యాయన్నారు. కాగా తనకు ఉత్తమ జెడ్పీటీసీ అవార్డు వచ్చిందని అవార్డు తీసుకోవడానికి సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరు కావాలని ఇక్కడ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వెళ్తానని డాక్టర్‌కు తెలియజేయగాఎంపీపీ కార్యక్రమాన్ని కొంత సేపు ఆపాలని చెప్పారన్నారు.అప్పటివరకు ఆగాలని లేకుంటే వెళ్లొచ్చని తనను అవమానిచడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతా జరుగుతుంటే కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక గ్రామాల్లో ఎక్కడ కార్యక్రమాలు జరిగినా అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని తాను హాజరైన కార్యక్రమాన్ని ఎంపీపీ కావాలని ఆలస్యం చేవారన్నారు.తాను హాజరు కానీ చోట కార్యక్రమాన్ని త్వరగా ముగించి కార్యక్రమం పూర్తి చేసి కావాలని తనను అవమానిస్తున్నారని ఆరోపించారు.ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు.



ధ్వజస్తంభం ప్రతిష్ఠలో అపశృతి

- తృటిలో తప్పిన ప్రాణాపాయం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మూడు రోజులుగా జరుగుతున్న సీతారామాంజనేయ ప్రతిష్ఠ కార్యక్రమంలో చివరి రోజైన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది.క్రేన్‌ల సహాయంతో ధ్వజస్తంభం ఎత్తే క్రమంలో క్రేన్ అదుపుతప్పి ఒకవైపుకు వంగడంతో పక్కనే ఉన్న జన సమూహంపై పడే సమయంలో గుడికి పక్కగా నిర్మించిన ప్రహరీపై ధ్వజస్తంభం పడడంతో విరిగింది.దీంతో ప్రాణాపాయం తప్పింది.దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.వెంటనే సంఘటనాస్థలంలో అందుబాటులో ఉన్న ఎస్సై వెంకన్న,పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ప్రజలను, భక్తులను ఇండ్లలోకి పంపించారు.ధ్వజ స్తంభం విరగడంతో గ్రామానికి వచ్చిన బంధువులు బాధను వ్యక్తం చేశారు.

కేంద్రప్రభుత్వం దుర్మార్గాలకు పరాకాష్ట

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ సంస్థల దుర్వినియోగానికి పాల్పడుతున్న బీజేపీ
- దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేసి ఇచ్చిన నోటీసులు కావు
- రాజకీయ దురుద్దేశంతో కవితకు నోటుసులు
- మోడీ దుర్మార్గాలకు కాలం చెల్లింది
- రాష్ట్ర విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనమే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నోటీసులివ్వడమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.బుధవారం జిల్లాకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది చక్కటి నిదర్శనమన్నారు.దర్యాప్తు సంస్థలు దర్యాప్తు జరిపి నోటీసులు ఇచ్చినట్లు లేదని, రాజకీయ దురుద్దేశంతోటే నోటీసులు ఇచ్చారని ఆరోపించారు.బీజేపీకి చెందిన ఓ ఎంపీ చేసిన ఆరోపణలను బేస్ చేసుకునే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చిన విషయం బహిరంగ రహస్యమేనని ఆయన వెల్లడించారు.బీజేపీ పాలకులకు కంట్లో నలుసుగా మారిన ఢిల్లీలోని ఆప్, తెలంగాణాలోని బీ ఆర్ఎస్ ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టే కుట్రలో భాగమే ఇది అని ఆయన స్పష్టం చేశారు.తద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మస్థైర్యం దెబ్బతియ్యాలన్నది మోడీ సర్కార్ యోచనగా కనిపిస్తుందని పేర్కొన్నారు.



ఇటువంటి పప్పులు ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర ఉడకవన్నారు.నియంతలు ఎప్పుడూ నిలబడిన దాఖలాలు లేవని,ప్రపంచంలో అంతం కాబడిన నియంతల కంటే మోడీ గొప్పోడు కాదని చెప్పారు.ఇటువంటి కేసులతో బీఆర్ఎస్‌ను నిలువరించాలనుకుంటే అంతకు మించిన మూర్ఖత్వం మరోటి ఉండబోదని ఉండదని బీజేపీ నేతలకు చురకలు అంటించారు. మోడీ దుర్మార్గాలకు కాలం చెల్లిందని,బీజేపీ సర్కార్‌ను గద్దె దింపే వరకు పోరాటం ఆగదని వాచ్చరించారు.కేసులు,జైళ్లు మాకు కొత్త కాదని తేల్చిచెప్పారు.ప్రజల కోసం పనిచేస్తున్నప్పుడు ఇటువంటి కుట్రలను ఛేదించడం కష్టతరం కాబోదన్నారు.తెలంగాణా రాష్ట్ర సాధన కోసం 2001లో ఉద్యమం మొదలు పెట్టిన రోజునే వీటికి సిద్ధమై ముందుకు సాగినందునే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అవిర్భావించిందని గుర్తు చేశారు.

జెఎల్‌ఎం పోస్టుల దరఖాస్తులకు..

ఎలక్ట్రిషియన్ టెక్నిషియన్ లాస్టియర్ చదివే విద్యార్థులకు అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) పోస్టులకు ఈటీ (ఎలక్ట్రికల్ టెక్నీషియన్) కోర్స్ చదువుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ డిమాండ్‌చేశారు.బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అభ్యర్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు.జూనియర్ లైన్‌మెన్ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఈటీ కోర్స్ ఇంటర్మీడియట్ చదివే అభ్యర్థులకు కూడా అర్హత కల్పించే నోటిఫికేషన్ సవరించాలన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఈ పోస్టులకు డిగ్రీ ఇంజనీరింగ్ ఎంబీఏ ఉన్నత చదువులు చదివిన యువకులు కూడా జేఎల్‌ఎం ఉద్యోగాల కోసం ఇంటర్మీడియట్లో ఈటీ (ఎలక్ట్రికల్ టెక్నీషియన్) కోర్స్ చదువుతున్నారని తెలిపారు.వారికి మార్చి 15 నుండి 24వ తేదీ వరకు కోర్సు పూర్తి అవ్వడానికి పరీక్షలు ఉండగా, సర్టిఫికెట్ రావడానికి 25 రోజులు సమయం పడుతుందన్నారు.అలాగే మార్చి 8 నుండి 28వ తేదీ వరకు జేఎల్‌ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు. కావున కేవలం 25 రోజుల వ్యవధిలోనే ఉద్యోగాలకు అవకాశం లేకుండా నిరుద్యోగ యువత నష్టపోయే అవకాశమున్న ందున సంబంధిత మంత్రి జోక్యం చేసుకొని వారికి అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులు సురేష్, శ్రీకాంత్, మహేష్, అరవింద్, గోపిచందు, సైదులు, చంటి, శంకర్, భార్గవ్, చంటి, జగన్, భిక్షం తదిరులు పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాలి అనంతరెడ్డి తండ్రి మాలి ధర్మారెడ్డి కొద్దిరోజుల కింద ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.వారి భౌతికకాయంపై విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్‌ఎంపీపీ శ్రీనివాసనాయుడు, మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, పబ్లిక్‌క్లబ్ డైరెక్టర్ సునీల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచులు వినోదు, సుమతి నాగరాజు, శంకర్‌నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు శీను, అంజయ్య, వెంకన్న, కిరణ్, పెద్దఅనంతరెడ్డి, మల్లయ్య, దశరథ, జానీ పాల్గొన్నారు.





బొల్లేపల్లి వెంకటరాజు మృతి పట్ల నవ తెలంగాణ సిబ్బంది సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో నవ తెలంగాణ స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి బీవీఎన్. పద్మరాజు తండ్రి బొల్లేపల్లి వెంకటరాజు మృతికి నవ తెలంగాణ సిబ్బంది సంతాపం తెలిపారు.ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాలలేసి నివాళులర్పించారు.జీవితాంతం పార్టీలో ఉంటూ సీపీఐ(ఎం) బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన మృతి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ స్టేట్ సిబ్బంది అజయ్,మధుకర్, శశికళ, లలిత, జిల్లా బాధ్యులు పుప్పాలమట్టయ్య ,పురుషోత్తం, దయాకర్‌రెడ్డి, దుగ్గి విజయ్, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పోతనబోయిన హుస్సేన్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి నాగవరపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డి, గోపరాజు వెంకటచంద్ర, దుగ్గి బ్రహ్మం, పారుపల్లి శ్రీనివాసరావు నగర్,ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కోలా నాగేశ్వరరావు, ఆంధ్రప్రభ రిపోర్టర్ డి. శేషం రాజు, జనం సాక్షి రిపోర్టర్ అంజయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ పిల్లలమర్రి శ్రీను,మద్దూరి వెంకట్‌రెడ్డి,రాంప్రసాద్, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మాల జానమ్మ వెంకటప్పయ్య గ్రామ అభివృద్ధిలో భాగంగా చేసిన సేవలకు గాను జిల్లా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా ఎంపికయ్యారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కోదాడ పట్టణంలో ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. కిష్టాపురం గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో సర్పంచ్ చేసిన కృషికి గాను అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జానమ్మ వెంకటప్పయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయటంలో గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శి సహకారం మరువలేనిదన్నారు.జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు పొందడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల కింద రూ.13.56 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 81 మందికి 40 లక్షల రూపాయల చెక్కులను, శ్రీనిధి పథకం ద్వారా 35కోట్లా 80 లక్షలా 49 వేల రూపాయల చెక్కులు అందజేత, కల్యాణలక్ష్మీ పథకం ద్వారా 113 మందికి కోటి 53 లక్షలా13 వేలా 138 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం మహిళ ప్రజాప్రతినిధులను, ఉద్యోగస్తులను, ఉత్తమ మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు,అధికారులు,సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మెన్లు, ప్రజాప్రతినిధులు, అన్ని స్థాయిల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా రక్షణ కల్పించినట్లయితే మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తామెక్కడ తక్కువ కాదని అత్యధికంగా దేశాభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తారని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయావరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా



కోదాడలో...

నిర్వహించారు.అనంతరం కరోనా టైంలో సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ప్రతినిధులకు శాలుశాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, వార్డు కౌన్సిలర్లు సామినేని ప్రమీలరమేష్, గుండపునేని పద్మ నాగేశ్వర్‌రావు, తీపిరిశెట్టిసుశీలరాజు, లంకెల రమాదేవి నిరంజన్, కర్రి శివ సుబ్బారావు, కోల ప్రసన్నకోటిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా పట్టణంలోని 31వ వార్డు శ్రీనివాసనగర్‌లో కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమాటీలు మాతంగి నాగమణి, పడిశాల చుక్కమ్మ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఇరుకుళ్ళ.చెన్నకేశవరావు, కేపీ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ్లే రవికుమార్, కేపీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు యాదా సుధాకర్, పోలిశెట్టి రమేష్,కొండ్లే. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమోఘమైనదని మార్కెట్ డైరెక్టర్ సల్మా మస్తాన్ అన్నారు.స్థానిక 37 వార్డులో అంతర్జాతీయ



సూర్యాపేటలో...

మహిళా దినోత్సవం సందర్భంగా వార్డు ప్రముఖ మహిళలు అయిన అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా వర్కర్స్, పారిశుద్ధ కార్మికులు, ఏఎన్ఎంలకు సన్మానం చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. సమాజంలో ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలన్నారు.కుటుంబం బాధ్యతలు తీసుకుంటూ విద్య,వైద్యం, అన్ని రంగాలలో తన బాధ్యతను నిర్వర్తిస్తూ సమాజంలో బాధ్యతతో నడుచుకుంటున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, గౌరవింపబడుతున్నారని తెలిపారు. లింగ సమానత్వం కోసం తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పోలగాని మంగమ్మ, నస్రీన్, ఆండాలు, నాగమణి, అంగన్వాడీలు రజిత, రమణ, పుష్పలత సౌమ్య,త్రివేణి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధరంగాల్లో పని చేస్తున్న పలువురు మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, ప్రముఖ న్యాయవాది పూర.గాయత్రి ,తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సోంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, మహిళ సబ్ కమిటీ కన్వీనర్ క్రాంతి ప్రభ, సీఐటీయూ,నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.అనిత, కె.రత్నకుమారి,ఎస్. విజిత, పోదిల జ్యోతి, సీనియర్ నాయకులు వి పద్మలీల, బిందులత,అనూరాధ, నారాయణమ్మ టీఎస్ యుటిఎఫ్ నాయకులు లాలు, శ్రీనివాసచారి, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మొండ్రాయి తిరుమలగిరి ఆధ్వర్యంలో ఆరుగురు మహిళలకు శాలువాలు కప్పి మెమొంటోలతో సన్మానించారు.కేక్ కటింగ్ చేసి తోటి మహిళలకు బ్రెడ్స్ ప్యాకెట్స్ పంచారు.ప్లాస్టిక్ కవర్లను నిషేధించి పేపర్ బ్యాగ్స్ పంచారు.టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థికి పరీక్షా ప్యాడ్స్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయితా శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్ కుమార్, లయన్ లేడీ జలగం ఉషారాణి, లయన్ లేడీ మనిషా,లయన్ లేడీ సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక



హుజూర్‌నగర్‌లో...

కౌండిన్యఫంక్షన్‌హాల్‌లో పట్టణంలోని మహిళలకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్,సమభవన సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే చేశారు. తన క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి నియోజకవర్గ పరిధిలోని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి,ఎంపీడీఓ శాంతకుమారి,శానంపూడిరజిత, కౌన్సిలర్లు దొంగారి మంగమ్మ, గుండా



తుంగతుర్తిలో...

ఫణికుమారి, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు దొంతిరెడ్డి రాంరెడ్డి, అట్లూరి మంజుల, చెవుల కవిత, గూడెపు దీప, స్వప్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శాంతకుమారి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఉపాధిసిబ్బందిని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

మేళ్లచెర్వు : అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను స్థానిక మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనగర్ కాలనీలోని మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా లేడీస్‌క్లబ్ ప్రెసిడెంట్ యన్. అనురాధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రెటరీ లావణ్య, జాయింట్‌సెక్రెటరీ లక్ష్మీ, క్లబ్ మెంబర్స్, కాలనీమహిళలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక పరంగా సాధికారిత సాధించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 7 కోట్లా 28 లక్షలా 30 వేల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించిందన్నారు.శ్రీనిధి ద్వారా రూ.25 కోట్ల మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ మేరకు శాఖలో పనిచేస్తున్న మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావు, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, మున్సిపల్‌చైర్‌పర్సన్ పోతరాజు రజిని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మనేని స్రవంతి, నాగారం అర్వపల్లి, తుంగతుర్తి, నూతనకల్ మండలాల ఎంపీపీలు కూరంనాగమణి, గుండగాని కవిత రాములుగౌడ్, మన్నెం రేణుక లక్ష్మీనర్సయ్య, సీడీపీఓ శ్రీజ, హార్టికల్చర్ అధికారి స్రవంతి,బీఆర్ఎస్ నాయకులు రజాక్, నూతనకల్, అర్వపల్లి జెడ్పీటీసీలు కందాల దామోదర్‌రెడ్డి, దావుల వీరప్రసాద్‌యాదవ్, తుంగతుర్తి వైస్‌ఎంపీపీ శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని పద్మశాలిభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు రాష్ట్రాలకు కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్,ఐసీడీఎస్ సూపర్‌వైజరు లక్ష్మీ, గొడ్డలి నరసన్న ,మహిళలు మంగమ్మ ఏకలక్ష్మి, సుజాత,కవిత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెర్వులో..

మఠంపల్లి: మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సీఐటీయూ అనుబంధ సంఘం మహిళలకు ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి యల్క సోమయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,సీఐటీయూ మండల కన్వీనర్ ఎండి.రస్మియా, మండల ప్రధానకార్యదర్శి అమరారపు వెంకటేశ్వర్లు,కోశాధికారి జెడ్ సుజిత, గోవింద్, వెంకటేశ్వర్లు, శాంతమ్మ,పద్మ, కృష్ణవేణి,కలమ్మ వెంకటమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



మఠంపల్లిలో...

బహుమతులు ప్రదానం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం ఏకశిలా విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా ఈగ విద్యాసాగర్, రెండవ బహుమతిగా ఆరుట్ల కీర్తన రెడ్డి, మూడవ బహుమతిగా ప్రగతి స్కూల్ విద్యార్థి యశ్వంత్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో చెన్న రాజేష్, కాసుల నరేష్, గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం శ్రీనివాసపురంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు భూమి పూజ బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చౌడబోయిన రాధిక మహేందర్ వార్డు సభ్యులు వడ్ల లక్ష్మి మెరుగు సత్యనారాయణ వడ్ల పండరి చౌడబోయిన ఎల్లయ్య , గ్రామ పెద్దలు చౌడబోయిన నరసయ్య కనకయ్య ,పరుశరాములు, స్వామి, కిష్టయ్య ,రవి, గడ్డం ఇస్తారు ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్ల అంజయ్య ,దండు ఐలయ్య ,వరికుప్పల కొమురయ్య ,పారుపల్లి ఐలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నిడిగొండ మహేష్, మల్లం సంజీవులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలి



భువనగిరి

నవతెలంగాణ - భువనగిరి

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.బుధవారం సుందరయ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మహిళలు చదువులోనే కాకుండా తల్లిలా దేశభద్రతను కాపాడుటంలో ముందున్నారన్నారు. రక్షణ రంగంలోనే కాకుండా రాజకీయవేత్తగాను, డాక్టర్ గాను, పారిశ్రామికవేత్తగాను, గగనతనంలో పైలెట్లు గాను అనేక రంగాలలో ఎదుగుతున్నారన్నారు. మహిళా లోకం ప్రపంచానికి వెలుగు లాంటిదని అన్నారు. మహిళా దినోత్సవ చరిత్ర అమెరికాలో అమెరికాలో 1908లో కార్మిక ఉద్యమం సందర్భంగా ప్రారంభమైందన్నారు. ఈ ఉద్యమంలో దాదాపు15000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి దాసరి మంజుల సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడం భాగ్య ఐద్వా నాయకురాలు పడ్డబోయిన స్వప్న నర్సమ్మ జ్యోతి కవిత పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కౌన్సిలర్ కు పీసీసీ డెలిగేట్ తాంగ్గెళ్ల పల్లి రవి కుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు తంగెళ్లపల్లి శ్రీవాణి. హేమలత. కడారి ఉమా దేవి. ఎట్టా బోయిని సబితా. దుర్గ భవాని. చెన్న స్వాతి.నాజిమా సలుద్దీన్.జనగామ కవిత. పడిగేలా రేణుక.నాయిని అరుణ.వాడిచార్ల లక్ష్మి. నల్ల మసు సుమ.జగన్. రఘుబాబు బాబు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి , అభ్యున్నతికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహ రెడ్డి అన్నారు.బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన ఆదర్శ మహిళ రైతు జిట్టా జ్యోతి రెడ్డి, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్మెన్ బండారు జయశ్రీ లను శాలువా, మెమెంటో లతో ఘణంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు కొడారి వెంకటేష్, దిడ్డి బాలాజీ, జంపాల అంజయ్య, మొగుళ్ళ రాజిరెడ్డి, దేవనక అంజయ్య, ఎస్ ఎన్ చారి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,బీసు మత్స్యగిరి, ,శివ, ఆదర్శ రైతు జిట్టా బాల్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో దిండిగల్ రుక్మిణి అధ్యక్షతన సమావేశం జరిగింది ముందుగా ఎన్ఎఫ్ ఐ డబ్లు మహిళా సమాఖ్య జెండాను జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత ఎగురవేసిన అనంతరం మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు వనం పూజిత, శారద, సిరికొండ ముత్యాలమ్మ దండు శాంతమ్మ, ఆడెపు శోభ, చాట్ల శారద, కొలూతూరు భాగ్యమ్మ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దాక్టర్లకు సన్మానం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగాడీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ సుజాత, డాక్టర ప్రశాంతి కెకె నర్సింగ్ హోం డాక్టర్ కిరణ్మయిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , నాయకులు సలీమ్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :మండలంలోని అనాజిపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం వంద రోజుల పని పూర్తి చేసిన ఉపాధి హామీ మహిళలనుఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య ,గ్రామ సర్పంచ్ (సిపిఎం నాయకురాలు) ఎదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షురాలు (సిపిఎం నాయకురాలు) గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి, ఎస్ ఆర్ పి రజిత, క్షేత్ర సహాయకులు నరసింహ, అర్చన, వాణి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఎండలంలోని బి ఎన్ తిమ్మాపురం గ్రామంలో సింగిల్ విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తి రెడ్డి ఆద్వర్యంలో మన గ్రామ పంచాయతీ వద్ద మహిళలను సన్మానించిన నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడత శారదా ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అన్నపు రాములు, ఎడ్ల సుమీల, గ్రామపంచాయతీ సెక్రటరీ కవిత, అంగన్వాడి టీచర్లు ఇందిరా, అర్చన, ఆశా కార్యకర్తలు వనజ, పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్ కె హాస్పిటల్ నందు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజకుమార్ , తన సతీమణి డాక్టర్ అశ్లేష, తమ ఆసుపత్రి సిబ్బందికి శాలువా కప్పి, మేమెంటోలు బహుకరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి పారిశుధ్య మహిళ కార్మికుల కాళ్లు కడిగారు.వారికి బట్టలు పెట్టి సత్కరించారు.

పట్టణంలోని17వ వార్డులో మున్సిపల్ మహిళా పారిశధ్య కార్మికులను వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ రూ.10 వేల విలువగల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, వార్డ్ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ , వార్డ్ జవాన్ రాములు, మున్సిపల్ కార్మికులు దాస్ పాల్గొన్నారు.



రామన్నపేట

పట్టణకేంద్రంలోని మండల పరిషత్ కర్యాలయంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ కునపురి కవిత భువనగిరి పట్టణ 16 వార్డు కౌన్సిలర్ కడరి వినోద్ ఉమాదేవి లను భువనగిరి మండల నాయకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతారం సర్పంచ్ చిందం మల్లికార్జున్, జిల్లా నాయకులు పుట్ట వీరేశ్ యాదవ్, నాయకులు గుండెబోయిన సురేష్ యాదవ్, ఉడుత ఆంజనేయులు భాత్య అశోక్, బొట్టు మల్లేశం పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లను రూరల్ సిఐ వెంకటయ్య, ఎస్ ఐ హెచ్.రాఘవేందర్ గౌడ్,రూరల్ ఎస్సై-2 సైదులు సన్మానించారు . సన్మానించిన వారిలో మహిళా కానిస్టేబుల్ అనూష, ధనలక్ష్మి ఉన్నారు.

ఆలేరుటౌన్ : రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయిలను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ అన్నారు. చింతకింది కీర్తి, సముద్రాల కల్పన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిండ్ల శోభ ,మాధురి, రమ, విజయ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , పీఏసీఎస్ వైస్ చైర్మెన్చింతకింది చంద్రకళ మురహరిలను పీఏసీ చైర్మన్ మొలగాని మల్లేశం, డైరెక్టర్ బిసా కృష్ణంరాజు ల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు ఆరె మల్లేశం, బిక్షపతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పొదుపు సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కును పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళ సాధికారతలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జడ్పిటిసి పున్న లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపూరి కవిత, వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు అంతటి పద్మ, కడమంచి సంధ్య, పోలేబోయిన అండాలు, ముత్యాల సుజాత, ధర్నెరాణి, కాల్య యామిని, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, కోళ్ల స్వామి, బందేల యాదయ్య, మెట్టు మహేందర్ రెడ్డి, చెరుకు సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

మహిళల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ కే దక్కుతుందని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలోని ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా సమకూర్చిన కానుకలను బుధవారం మండల కేంద్రంలో మండల వ్యాప్త గ్రామపంచాయతీ సిబ్బందికి, ఆసుపత్రి సిబ్బందికి, ఆశ వర్కర్లకు, అంగన్వాడి కార్యకర్తలకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్, కొమ్ము సుష్మిత శేఖర్, ఎటేల్లి సునీత శ్రీనివాస్, గొలుసుల ప్రసాద్, మాజీ ఎంపిటిసి సాల్వేరు రోజా, ఎంపిటిసి మొహ్మద్ రేహన్, డిసిఎంఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ జేల్లా వెంకటేశం, నాయకులు ఎం. డి. అక్రమ్, కోట సుధాకర్, సాల్వేర్ లింగం, వైద్యం సాయి, కందుల మణి, జవ్వాజి శ్రీకాంత్, అజాహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ మహిళాప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న మహిళలను, పార్టీ వివిధ భాగాల్లో పనిచేస్తున్న మహిళలను బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంబోజు భాగ్యశ్రీ ఎంపీటీసీ యాస కవిత సర్పంచులు పంజాల స్రవంతి, ఘనగాని మాధవి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ బిసు ధనలక్ష్మి పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ మండలనాయకులు నాయిని శశికళ, లక్ష్మి, కోరే బిక్షపతి, మేడి రాంనర్సయ్య, ప్రతి కంఠం చింతల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా కార్మికులను మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ తన ఇంటి వద్ద శాలువా కప్పి, చీరలు ఇచ్చి మహిళా కార్మికులను బుధవారం ఘనంగా సన్మానించారు.

వలిగొండ రూరల్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో మహిళా దినోత్సవం సందరంగా సర్పంచ్ చిట్టెడి జయమ్మ ఏఎన్ఎం శోభారాణి, సంధ్యారాణిని గర్భిణులను శాలువాలతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలోఏఎన్ఎం, ఆశాలు అలివేలు, సంతోష, అరుణ,రాణి పయనీర్ సంస్థ సభ్యులు రవళి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో కొలనుపక గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ డివిజన్ కార్యదర్శి గడ్డం మంజుల ,నాయకులు కొంగరి యాదమ్మ గడ్డం నిర్మల ,చెవుల జ్యోతి, బల్లెపు ఎల్లమ్మ, పరుష దివ్య, చెవుల సునీత, బల్లపు యాదమ్మ, పరుష లక్ష్మి నరసమ్మ పాల్గొన్నారు.

రాజాపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రాజపేట మండలంలోని అతిథి గృహంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళ లను ఎంపీపీ బాలామణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలే సుమలత , ఎడ్ల బాలలక్ష్మి, భాగ్యమ్మ, శ్రీలత, మహిళ ప్రజా ప్రతినిధులను,మండల మహిళా సూపరింటెండెంట్ హరిత దేవి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నా గిర్తి రాజిరెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గాల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, గౌట్ లక్ష్మణ్,, చైర్మన్ భాస్కర్ రెడ్డి, రేగి సిద్దులు , ఉప్పలయ్య, వీరేశం, బిక్షపతి పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై.. ప్రజలను చైతన్యం చేయడం కోసమే జన చైతన్య యాత్ర

- సీపీఐ'(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు

నవతెలంగాణ -ఆలేరురూరల్ .



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయడం కోసమే జనచైతన్య యాత్ర జరుగుతుందని సీపీఐ'(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు, బుధవారం ఆలేరు సీపీఎం మండల కమిటీ సమావేశం స్థానిక ఎసిరెడ్డి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోబీజేపీ పభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ, రైతు వ్యతిరేఖ, కార్మిక, యువజన, విద్యార్థి, మహిళా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల మధ్య ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఈ నెల 17నుండి 29వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జన చైతన్య యాత్ర లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు సూ ద గాని సత్య రాజయ్య, నల్ల మాస తులసాయ్యా, సంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

జీవితాంతం సీపీఐ(ఎం)కోసం కృషి చేసిన నాయకుడు గూడూరు బుచ్చి రెడ్డి

నవతెలంగాణ -వలిగొండ

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేసిన నాయకుడు గూడూరు బుచ్చిరెడ్డి అని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద గూడూరు బుచ్చిరెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డి వరకట్పల్లి గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన కందాల రంగారెడ్డి స్ఫూర్తితో పార్టీలో చేరి జీవితాంతం పార్టీ కోసం నిజాయితీ నిబద్ధ తతో పని చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం కూర శ్రీనివాస్ కల్యారి రామచందర్ మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ దుబ్బలింగం వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు రాధారపు మల్లేశం ,వేముల లక్ష్మయ్య, వలి భాష ,తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి హత్య

నవతెలంగాణ- ఆలేరురూరల్



వ్యక్తిపై కత్తులతో దాడి చేయడంతో మృతిచెందిన సంఘటన మంగళవారం సాయంత్రం ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలోజరిగింది. ఎస్సై ఇద్రిస్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారి శ్రీనివాస్, వస్పరి రామచంద్రయ్యలకు పక్క పక్కన వ్యవసాయం పొలాలు ఉన్నాయి. ఇరువురి మధ్య కొంతకాలంగా తీవ్ర మనస్పర్థాలు చోటుచేసుకున్నాయి. గతంలో రెండు మూడు సార్లు గొడవలు జరిగాయి . ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ బావి వద్ద వీరిద్దరి మధ్య గొడవ జరగగా రామచంద్రయ్య తన దగ్గర ఉన్న కత్తితో విచక్షణరహితంగా మల్లారి శ్రీను వాసు(35) ఛాతిలో , నడుము, పక్కటెముకలపై పొడిచాడు.దీంతె శ్రీనివాసు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు .మృతుడు తల్లి మల్లారి పెంటమ్మ ఫిర్యాదు మేరకు రామచందర్ తో పాటు మల్లారి కనకయ్య, కుడుదుల నవీను కేసు నమోదు చేశామని తెలిపారు.

పంట రుణాలు రెన్యువల్ చేయడంలో నిర్లక్ష్యం వద్దు

నవతెలంగాణ -రామన్నపేట

బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో పంట రుణాలను చెల్లించి, అదనపు వడ్డీ భారం నుండి విముక్తి పొందాలని, పంట రుణాలు రెన్యువల్ చేసుకోవడంలో ఎట్టి పరిస్థితులలో రైతులు నిర్లక్ష్యం వహించవద్దని స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ కే.భాస్కర్ సూచించారు. బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన లక్ష వరకు రైతుల రుణమాఫీ 11- 12-2018 వరకే వర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, నిదానపల్లి గ్రామ సర్పంచ్ గుత్త నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు తగిన భద్రత

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు తగిన భద్రతా చర్యలు చేపట్టబడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఇండోర్ స్టేడియం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అధైర్య పడవద్దన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలను వివరించారు. పీహెచ్ సి సిబ్బందిని, మహిళా వార్డు కౌన్సిలర్లను, ఆర్పీలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికులను, మహిళా వార్డు అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 'మహిళలందరికీ చీరలు పంపిణీ చేశారు.

హిల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

మ్యాగ్నస్ డయాగ్నస్టిక్స్ డైరెక్టర్ సింగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత రక్త పరీక్ష నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మొరిగాడు మాధవి వెంకటేష్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం,గ్రంధాలయాల డైరెక్టర్ బాలస్వామి, ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ మొగలిగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురాహరి,డైరెక్టర్ బీసా కృష్ణంరాజు,వార్డు కౌన్సిలర్లు , తదితరులు పాల్గొన్నారు,

తాడిచెట్టి పైనుండి పడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

ప్రమాదవశస్తు తాటి చెట్టు పై నుండి జారీ కిందపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం మండలంలోని తుక్కాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ...తుక్కాపురం గ్రామానికి చెందిన పొన్నగని రవీందర్(36) గీత వృత్తిలో భాగంగా రోజు మాదిరిగానే ఉదయం సమాన తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లిన అతడు ప్రమాదవశాస్తూ జారీ కిందపడ్డాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానం వద్దకు మోత్కూర్ ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చి పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మండలంలోని తుక్కాపూరం గ్రామానికి చెందిన పొన్నగాని రవీందర్ గౌడ్ తాటి చెట్టు పై నుండి జారీ కిందపడి మృతి చెందాడని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవీందర్ గౌడ్ మృతి పట్ల మండల కల్లుగీత కార్మిక సంఘం సంతాపం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ సాయ కార్యదర్శి ఎరుకల పాపయ్య గౌడ్ తుక్కాపురం గౌడ సంఘం అధ్యక్షులు చెరుకు మల్లేష్ గౌడ్ సంఘం నాయకులు పంజాల నరసయ్య గౌడ్ నాతి రాజు గౌడ్ , రంగ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

బీఆర్ఎస్ జిల్లా నాయకులు నక్కల చిరంజీవి యాదవ్ నానమ్మ నక్కల సాలమ్మ దశదినకర్మ పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్లో జరిగిన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బి ఆర్ ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, జిల్లా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

వైద్య విద్యార్థిని ప్రీతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాటూరు జానమ్మ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఐ కార్యాలయంలో మహిళలపై జరిగే దాడులు అరికట్టాలని కోరుతూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తిరిగే ఏరియాలలో చెక్‌పోస్టులు పెట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలమ్మ, ఆలేటి పూలమ్మ, జాంగిర్బి, మోత్కుపల్లి అండాలు, లక్ష్మి అలిమ బేగం, లక్ష్మి, సరళ, బేగం పాల్గొన్నారు.

లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయిన సబ్ రిజిస్ట్రార్

- సబ్ రిజిస్ట్రార్ లంచాలకు నిరసనగా

షాపులు మూసేసిన డాక్యుమెంట్ రైటర్లు

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారు. ఇంటి రిజిస్ట్రేషన్ కు రూ.20 వేలు లంచం డిమాండ్ చేయడం, లంచం ఇవ్వనిదే ఏ రిజిస్ట్రేషన్ చేయడం లేదని పలువురు బాధితుల నుంచి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం ఆయన కార్యాలయానికి రాకుండా లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారు. సుమారు ఆరు నెలల క్రితం సురేందర్ నాయక్ మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ గా వచ్చారు. ఆయన వచ్చినప్పటి నుంచే ఎలాంటి రిజిస్ట్రేషన్ అయినా రూ.10 వేల నుంచి 20 వేలు లంచం ఇవ్వనిదే చేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో ఓ సీనియర్ కాంగ్రెస్ లీడర్ నుంచి కూడా ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రూ.25 వేలు లంచం డిమాండ్ చేయడంతో ఎందుకివ్వాలంటూ ఆ నాయకుడు నిలదీయడంతో ఆ వ్యవహారం కాస్త రచ్చరచ్చయ్యింది. డాక్యుమెంట్ రైటర్లు సైతం సబ్ రిజిస్ట్రార్ నుంచి లంచాల ఒత్తిడినితట్టుకోలేక తలలు పట్టుకున్నారు. తాజాగా సోమవారం మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రాగా అతన్ని రూ.20 వేలు లంచం ఇవ్వాలని ఆరోపణలు రావడం, ఆ విషయంలో సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ రైటర్ మధ్య గొడవ జరిగి పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిరచ్చకెక్కిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ లాంగ్ లీవ్ పెట్టి వెళ్లినట్టు తెలిసింది. జూనియర్ అసిస్టెంట్ ఇర్షాద్ కు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించారు. బుధవారం ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కాగా, మరోటి పెళ్లి రిజిస్ట్రేషన్ జరిగిందని ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ ఇర్షాద్‌తెలిపారు. కాగా కార్యాలయంలో గత కొన్నేళ్లుగా పని చేస్తున్న ప్రైవేట్ వ్యక్తి వ్యవహారం కూడా వెలుగు చూడటంతో సదరు వ్యక్తి కూడా బుధవారం కార్యాలయంలో కనిపించలేదు. అతను కార్యాలయానికి రావద్దని పై అధికారులు హెచ్చరించినట్టు తెలిసింది. సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ లంచాలతో వేగలేక ఐదుగురు డాక్యుమెంట్ రైటర్లు సైతం షాపులు మూసివేసి నిరసన తెలిపారు. ఈనెల 10 వరకు మూడు రోజులు షాపులు బంద్ చేస్తామని ఇప్పటికే డాక్యుమెంట్ రైటర్లు ప్రకటించారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ లాంగ్ లీవ్ పెట్టడంతో వారం రోజుల్లో మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త రిజిస్ట్రార్ ను నియమించనున్నట్టు తెలిసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వెలుగు చూసిన అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారా లేదా అన్నది వేచి చూడాలి.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా వెంపటి దివ్య భర్త : గణేష్ నివాసం: కోదాడ కిరోసిన్ బంక్ బజార్, ఈ నెల రెండవ తేదీన **డాక్యుమెంట్ నెంబర్ 9808/1983** గల డాక్యుమెంటు తో కోదాడ నుండి సూర్యాపేట ప్రయాణిస్తుండగా బస్టాండ్ సమీపంలో నా డాక్యుమెంట్స్ పోయినాయి. కావున దొరికిన వారు ఈ క్రింది **మొబైల్ నెంబర్ 7075316367** కు తెలియ పరచగలరని మనవి.

కోర్టు నోటీస్

మహారాజశ్రీ శ్రీయుత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు,
రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా
O.S.No. 78 of 2019

ముద్దసాని సుందర్ రెడ్డి తండ్రి లేటు వెంకట్ రెడ్డి, వయస్సు 84 సంవత్సరములు వృత్తి: వ్యవసాయము, నివాసము: మొగిలిపాక గ్రామము, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా..

...వాది

మరియ

ఆరే సుశీల భర్త లేటు ప్రభాకర్ రెడ్డి, వయస్సు: 48 సంవత్సరములు, వృత్తి: కూలి, నివాసము: మొగిలిపాక గ్రామము, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా..

.... ప్రతివాది

వాది అయిన ముద్దసాని సుందర్ రెడ్డి గారు పైన తెలిపిన ప్రతి వాది అయిన ఆరే సుశీల పై పై కోర్టు వారి యెదుట తన పేరిట మొగిలిపాక గ్రామములో యున్న వ్యవసాయపు భూమి సర్వే నంబరు: 347/ఈ విస్తీర్ణము: 4-16 గుంటల భూమి పై ఇంజంక్షన్ దావా వేసి యున్నారు. పైన తెలిపిన ప్రతివాది హాజరు కొరకుగాను పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను తీసుకొనుటకు కాల యాపన చేయుచున్నందున, పైన తెలిపిన కోర్టు వారు సదరు ప్రతివాది హాజరు కొరకుగాను **తేదీ 21-03-2023 ఉదయం 10.30** నిమిషములకు వాయిదా వేసియున్నారు. కావున పైన తెలిపిన తేదీ నాడు ప్రతివాది అయిన మీరు పై కోర్టువారి యెదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కానీ ఎడల, పై కోర్టు వారు మీ పరోక్షముగా తీర్పు వెలువడేదరు.

//కోర్టు వారి అనుమతితో //

బాసరాజు అశోక్ కుమార్
న్యాయవాది
రామన్నపేట గ్రామము మరియు మండలము,
యాదాద్రి భువనగిరి జిల్లా
ఫోను 9849510591

స్థలము: రామన్నపేట
తేది: 08-03-2023

ఆరోగ్య మహిళా పథకం ప్రారంభోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రం, దేశంలో ప్రతిమహిళా ఆరోగ్యంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా పథకాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యం అనే నమ్మే నాయకుడు కేసీఆర్ అన్నారు. అందుకోసమే ముఖ్యమంత్రి తీసుకువచ్చిన ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య మహిళ పథకంలో 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళా సిబ్బంది మాత్రమే ఉంటారని మంత్రి స్పష్టం చేశారు.మహిళల సంక్షేమ కోసం ఆరోగ్య లక్ష్మి, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు చేసి ఆడబిడ్డలకు నీటి కష్టాలు తీర్చామన్నారు.

అనాథాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

నాగారం : మండలపరిధిలోని ఫనిగిరి గ్రామంలోని అనాథాశ్రమంలో బుధవారం పరిమళా రూబెన్ బిషప్ తల్లి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రూప్ చైర్మెన్ రెవ డి.పురుషోత్తం మాట్లాడుతూ ఈ శుభసందర్భంలో తల్లికి దేవుడు దీర్ఘఆయుష్‌ను ఇవ్వాలని, దేవుని సేవకు అంకితమై సేవ చేస్తున్న ఆమెకు మరింత మంది అభాగ్యులకు, ఆరాధనతో దేవునికృప ఆశీర్వచనాలు అందించాలని కోరారు.అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రేవ జి.రత్నాకర్ . సంఘ సభ్యులు ఏమల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనను అలవర్చుకోవాలి :మంత్రి

నవతెలంగాణ-నాగారం

ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ కమిటీ ఫణిగిరి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ చుట్టూ తిరుగుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత, గాదరి కమల, ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని ఎమ్మెల్యే దోమల బాలమల్లు,తరాల ఆంజనేయులు, పెర్ల యాదగిరి, ఆలయ కమిటీ చైర్మెన్ ఆవుల సతీష్, మామిడి మల్లయ్య,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామ దేవాలయాలు సమైక్యతకు నిలయాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

గ్రామ దేవాలయాలు సమైక్యతకు నిలయాలని ఆధ్యాత్మికతతోనే గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని కుపిరెడ్డిగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో నిర్వహించిన కల్యాణమహోత్సవం,బోనాల పండుగ సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామం నుండి దేవాలయం వరకు సీసీరోడ్డు కావాలని మంత్రికి విన్నవించుకున్నారు.గ్రామస్తులు ఐక్యతగా ఉండి రైతులతో మాట్లాడి రోడ్డు వెడల్పుకు ముందుకొచ్చినట్లయితే సీసీరోడ్డు మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రికి పదో వార్డులు మహిళా నేత కనుకు రేణుక శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్,గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, కేటీ అన్నారం సర్పంచ్ బైరెడ్డి అలివేలు భీమిరెడ్డి, మాజీ సర్పంచ్ కాటసాని వెంకట్‌రెడ్డి, కరుణ,పద్మారెడ్డి, బోళ్ల దయాకర్‌రెడ్డి, వెంకట్‌సురేందర్‌రెడ్డి, ఉయ్యాల దశరథ, చింతఅనిల్, భరత్,నవీన్, కల్యాణ్, ఆదిమల్లజానయ్య, ముదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుదవారం తెల్లవారు జామున రథోత్సవం భక్తుల ఆనందోత్సవాలతో డీజే చప్పుళ్ల నడుమ యువతి యువకులు, మహిళలు, పెద్దలు నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. అనంతరం మహా పూర్ణాహుతి, చక్రవరి స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్ కుమార్, కొరివి సతీష్, సట్టు పుష్ప, బంగారి చిన్నమల్లయ్య, లొడంగి నాగరాజు, అర్చకులు వరదాచార్యులు, రఘువరన్ ఆచార్యులు, రాఘవాచార్యులు, రామానుజచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర నకిలీ బంగారం విక్రయ ముఠా అరెస్ట్

నవతెలంగాణ-తుంగతుర్తి

అంతరాష్ట్ర నకిలీ బంగారం విక్రయ ముఠా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.అరెస్టుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.అంతర్ రాష్ట్ర నకిలీ బంగారం విక్రయ అరెస్ట్ బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో తుంగతుర్తి ఎస్ఐ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా అన్నారం గ్రామ ఎక్స్ రోడ్డు సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక ఆడమనిషి ఇద్దరు మగ వ్యక్తులు కనిపించగా వారిని పట్టుకుని విచారించారు.వారు గుంజు పద్మ అలియాస్ జయమ్మ భర్త పుల్లారావు కులము వడ్డెర వృత్తి కారం మిషన్, కుంచాల శ్రీను తండ్రి కొండలు కులం వడ్డెర వృత్తి లారీడైవర్.వీరిద్దరిది రెంటపల్లి సత్తెనపల్లి మండలం జిల్లా పల్నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బత్తుల విజయ్ వడ్డెర వృత్తి మేస్త్రి చామర గ్రామం అచ్చంపేట మండలం పలనాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.వీరంతా 20 రోజుల కింద తాము కుటుంబ సభ్యులమని చెప్పి వెలుగుపల్లి గ్రామంలో పగడాల సోమయ్య ఇంట్లో ఒక గది కిరాయికి తీసుకున్నారు.అర్వపల్లి గ్రామంలో సుతారి పని చేస్తున్నామని నమ్మించి చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ ఫిబ్రవరి 21,23లలో గుంజి పద్మ బత్తుల విజయులు భర్త భార్యల మాదిరిగా మోటార్ సైకిల్ పై మద్దిరాల గ్రామానికి వెళ్లి ఎరకలి సైదులుకు మాయ మాటలు చెప్పి నకిలీ బంగారం ఇచ్చి అసలు బంగారం అని నమ్మిన సైదులు భార్య మెడలో ఉన్న నాలుగున్నర తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించారు ఫిబ్రవరి 24న గుంజి పద్మ,బత్తుల విజయలు ఇద్దరూ అక్క తమ్ముడు మాదిరిగా వెలుగుపల్లి గ్రామానికి చెందిన తూము లక్ష్మి ఇంటికి వెళ్లి బంగారం ఇచ్చి రూ.1,80,000 తీసుకున్నారు.మార్చి 6న గుంజి పద్మ, కుంచాల శ్రీను ఇద్దరు అర్వపల్లి మండలం బొల్లంపల్లి శివారులో సపోటా పండ్లు అమ్ముతున్న గద్దగూటి వీరమ్మకు మాయమాటలు చెప్పి నకిలీ బంగారం ఇచ్చి రూ.50 వేలు తీసుకున్నారు. ఆ తర్వాత వేరొక దొంగల ముఠా చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పత్తి రాజపురం గ్రామానికి



చెందిన నక్క ముత్తయ్య. డబ్బా యాకోబు వీరిద్దరూ కలిసి ఒక ముఠాగా ఏర్పడి తక్కువ బంగారానికి ఎక్కువ బంగారం ఇస్తామని నమ్మించి వారి వద్ద ఉన్న నకిలీ బంగారాన్ని ప్రజలకు ఇచ్చి తనిఖీ చేసుకోమని చెప్పి తిరిగి రెండు రోజుల తర్వాత వెళ్లి నకిలీ బంగారాన్ని ఇచ్చి డబ్బు బంగారం దోచుకుంటున్నారని తెలిపారు దీంతో తాము మోసపోయామని తుంగతుర్తి, మద్దిరాల, అర్వపల్లి పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో తనిఖీలో వారిని పట్టుకుని విచారించగా దొంగలను తేలడంతో వారి వద్ద నుండి రూ 3.30లక్షల నగదుతో పాటు నాలుగున్నర తులాల బంగారం, మూడు కేజీల నకిలీ బంగారం ముద్దలు, 5 సెల్ ఫోన్లు రెండు బైక్‌లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో తుంగతుర్తి సీఐ నాగార్జున గౌడ్, తుంగతుర్తి, మద్దిరాల ఎస్సైలు డానియల్, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ లింగరాజు, విజయ్, వెంకటేశ్వర్లు కేసును చేధించారని తెలిపారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మహిళ లేనిది సృష్టే లేదని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి వెంకటరమణ, వైద్యాధికారి స్రవంతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, పీఏసీఎస్ డైరెక్టర్ గుడిపూరి రవి, ఎంపీటీసీలు ఉరుకొండ జానకమ్మ రాధాకృష్ణ, జూలకంటి వెంకటరెడ్డి, వాంకుడోతుజ్యోతి, సర్పంచులు నెమ్మాది నగేష్, నునావత్ బొడమ్మ నరహరి, నాయకులు వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రత్యేక పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా మండలంలోని కుంచెమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నెలక్ష్మీనర్సయ్యయాదవ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.అనంతరం మహిళా సంఘాల సభ్యురాళ్లను, వీబీకేలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గండ ఉపేంద్ర లింగరాజు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవీందర్‌రెడ్డి, వీబీకే సుజాత, కోఆప్షన్‌సభ్యులు గొల్ల స్వరూప, పంది స్వరాజం, కస్పరాజు మల్లమ్మ మద్దెల వెంకటమ్మ,శైలజ, మన్నె స్వప్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

చివ్వేంల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గాయంవారిగూడెం సర్పంచ్ కలకొండ సైదులు అన్నారు.మండలంలోని గాయం వారి గూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహి ంచారు.అనంతరం గ్రామంలోని ప్రజాప్రతినిధులు, అధికారులను సర్పంచ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు పుల్లమ్మ ,వార్డు సభ్యురాలు రూపని ఉపేంద్ర,పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, విజయ,జ్యోతి,ఆశావర్కర్లు సుధారాణి, విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఆదిమల్ల మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ లాల్‌సింగ్, సైదా, పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమం చేపట్టిందన్నారు.తద్వారా మహిళలకు సుమారు 50 రకాల టెస్టులను ప్రభుత్వం ఆస్పత్రిలో ఉచితంగా చేస్తారన్నారు.రానున్న కాలంలో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితీ,నేరేడుచర్ల, పాలకవీడు తహసీల్దార్లు వాసిమల్ల సరిత, శ్రీదేవి, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, అరిబండి సురేష్‌బాబు, అనంత్. శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, ఆస్పత్రి సిబ్బంది ,ఆశాలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మథర్‌థెరిస్సా జీవితం నేటి మహిళలకు స్ఫూర్తి దాయకమని వైయస్ఆర్‌టీపీ జిల్లా అధికార ప్రతినిధి సుత్తారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వేపలసింగారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మఠంపల్లి మండలఅధ్యక్షులు బలుసుపాటి రవి, నాగిరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎస్సై ముత్తయ్య అన్నారు.మండల కేంద్రంలో రూరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్సెన్స్ (రైస్ స్వచ్ఛంద సంస్థ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమానికి బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మహిళలను శాలువాతో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ళ అమరేందర్,బుడిగె శీను,రమేష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలంలోని నెమ్మికల్ గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మహిళలకు కబడ్డీ,కుర్చీలాట, కో కో పోటీలు నిర్వహించారు. ఆటలలో గెలుపొందిన వారికి నెమ్మికల్ సర్పంచ్ గంపల దావీద్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పలువుర్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యులు ఉత్సవాయి లలిత,ఎంఈఓ దారాసింగ్, ఎస్ఎంసీ చైర్మెన్ వెంకన్న, మార్తా ,గ్రామ సర్పంచ్ గంపల సతీష్,ఆర్గనైజర్ నాయిని సైదులు, మహిళలు, శిరీష, సువర్ణ, గంపల రమణ,సంధ్య,దార రమణ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని ఆత్మకూర్ఎస్, తుమ్మల పెన్‌పహాడ్, బొప్పారం గ్రామాలలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున తమ సమస్యలపై, దాడులు అరికట్టాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు గునగంటి నీలమ్మ, గుండెబోయిన మల్లమ్మ, సోమిరెడ్డి లక్ష్మమ్మ, ఎర్రజ్యోతి, రాములమ్మ ,రమణ, నర్సమ్మ, ఉప్పమ్మ,జయంతి,పోరెండ్ల ఉపేంద్ర, ఒగ్గు రుకునమ్మ,గుంటి నాగమ్మ,కొరివి మంగమ్మ,బద్రమ్మ, పగిడి జానమ్మ, చిత్తలూరు రేణుక, ఈసారపు లక్ష్మమ్మ ,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఇట్టమల్ల శాంతయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు ప్రముఖ మహిళలను సన్మానించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజురజినిరాజశేఖర్, ఎంపీపీ స్నేహలత, జిల్లా ఉత్తమ ఏఎన్ఎం రేణుక, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, మున్సిపల్ మహిళా పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, జీహెచ్ఎం కే.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోతె: మహిళలకు పురుషులతో పాటు సమాజంలో సమాన అవకాశాలు కల్పించాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ డిమాండ్ చేశారు.మండలపరిధిలోని రావిపహాడ్ గ్రామంలో అంతర్జాతీయ శ్రామిక పోరాటదినంలో భాగంగా నీలమ్మ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజల శీల మహిళా సంఘం నాయకురాలు శీలం భవాని,కొత్తపల్లి నీలమ్మ, మహేశ్వరి, కుడపంగి అంతమ్మ, మహబూబా,ఎల్లమ్మ, వెంకటమ్మ, జానమ్మ, నాగమణి, పీఓఎల్ ప్రధానకార్యదర్శి సైదులు ,నాయకులు కాకి మోహన్‌రెడ్డి,ముత్తయ్య, లింగయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : మహిళల అభ్యున్నతి ధ్యేయంగా వారి ఆరోగ్య పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఎస్ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, తహీసల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, వైద్యాధికారి కేసర ఆశ్రితరెడ్డి, తారమ్మ, చిన్నిమాణిక్యమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పోలె కృష్ణయ్య బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మర్రిగూడ సిపిఐ మండల కమిటీ నాయకులు కృష్ణయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి విప్లవ వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, ఆకుల రఘుమయ్య జిల్లా యూత్ ప్రెసిడెంట్ బూడిద సురేష్, కొండ్రెడ్డి గిరి, జిల్లా నాయకులు ఎరుకల నిరంజన్, వేముల సత్తయ్య, గ్రామ శాఖ కార్యదర్శి తుప్పరి యాదయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టండి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొల్తీతండా పంచాయతీ పరిధిలోని తంగేళ్ల తండాలో రెండేండ్ల నుండి ట్రాన్స్‌ఫార్మర్ బుర్రులు కాలి పోవడంతో విద్యుత్ అంతర్యం ఏర్పడుతుంది ప్రజలు కరెంటు లేక చాలా అవస్థలు పడుతున్నారు గ్రామ సర్పంచి పంచాయతీ కార్యదర్శి కరెంటు అధికారులకు, లైన్‌మెన్‌కు,ఏఈకి కి తెలియపరిచినా స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కరెంటు మీటర్లకు మాత్రం డబ్బులు ముక్కు పిండి నెలనెల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కానీ మరమ్మతులు మాత్రం చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి

సామాజిక సేవను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నిడమనూరు

ప్రతి ఒక్కరూ సామాజిక సేవను అలవర్చుకోవాలని డాక్టర్ పీటర్ అన్నారు.బుధవారం మండలంలోని తుమ్మడం గ్రామంలో డాన్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో బోరుమోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిమార్గంలో వెళ్ళినప్పుడే సమాజంలో మంచి సఖ్యత ఉంటుందని తెలిపారు.కులమతాలకు అన్ని వర్గాలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.సిలుములు సర్పంచ్ కూకుట్ల కోటమ్మయాదగిరి,ప్రవీణ్‌కుమార్, సంజీవరావు, జయరాజ్,జేమ్స్, సల్మాన్‌రాజ్, భాస్కర్, పోతుగంటి వేణు, సుందరయ్య పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-నాంపల్లి

తెలుగుదేశంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక అవసరమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే ఎన్టీఆర్ కృషితో పేద వర్గాలు, మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చైతన్యవంతులై ఆత్మగౌరవంతో బతికారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి, మండల కన్వీనర్ మొగుదాల పార్వతమ్మ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, చండూరు, మర్రిగూడ మునుగోడు, గట్టుప్పల మండల పార్టీ కన్వీనర్లు ఎర్రజల్ల లింగయ్య, దోమల వెంకన్న, రావెల అంతోనీ, నెట్టు శ్రీకాంత్, ఎండీ షరీఫ్, గోసుకొండ వెంకటేష్, పగడాల లింగయ్య, కొలను వేణుగోపాల్ రెడ్డి, పాషా.గడ్డం, కృష్ణయ్య, మంగి మహేష్, దానబోయిన నరేష్, మేకల యాదయ్య, పోలే ప్రకాష్, కన్నబోయిన రాములు, లాలు, బాలు, సాదినేని శ్రీనివాస్, గుర్రం భరతయ్య, భిక్షమయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయని బీజేపీని భూస్థాపితం చేద్దాం

నవతెలంగాణ-పెద్దవూర

ఎస్సీ వర్గీకరణ చేయని బీజేపీని భూ స్థాపితం చేయాలని పాదయాత్ర సమన్వయ కర్త ఏపూరి రాజుమాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సమన్వయ కర్త జానకిరామయ్యచౌదరి అన్నారు.బుధవారం మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండల కేంద్రంలో పాదయాత్ర కర పాత్రలను విడుదల చేసి మాట్లాడారు.మాదిగల సంగ్రామ పాదయా త్ర 9 వ రోజు పెద్దవూర కేంద్రం నుండి మండలంలోని నంగారం పోతునూరు వరకు సాగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ చేస్తారని మాట ఇచ్చి తప్పినందుకు బీజేపీ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడానికి ఏప్రిల్ 3 న బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి 4న రాష్ట్ర రాజధాని ముట్టడి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు సిద్దంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి ఆడెపునాగార్జునమాదిగ పాల్గొన్నారు.

రెండోరోజూ కొనసాగిన సాగర మాత జాతర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆంధ్రా రాష్ట్రం నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ లో మేరీ మాత మహోత్సవాలు బుధవారం కొనసాగాయి.సాగర్ ఒడ్డున వెలిసిన మేరీమాతను సాగర్ మాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందూ – ముస్లిం మతాల వారి నీరాజనాలు సైతం అందుకుంటు వందలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు మేరీమాతను దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించు కుంటున్నారు. మేరీమాత ఉత్సవాల్లో పాల్గొనేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుంటున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నాంపల్లి: మండలకేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మహిళలు సమానత్వం కోసం, స్త్రీలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు అన్ని రకాల అణిచివేతకు వ్యతిరేకంగా మహిళలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అణగారిన వర్గాల మహిళలపై రోజురోజుకు ఆకృత్యాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఇప్పటికీ ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే సైదాభేగం, కోరే లలిత, ఏదుళ్ల సునీత, మహిళా సంఘాల అధ్యక్షురాలు ఎండి సుల్తానా, మండల ఉపాధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ, మరియమ్మ ప్రేమలత, పార్వతమ్మ, సులోచన, ఈరమ్మ , రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ :మండలకేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో వార్డెన్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.హాస్టల్లో పని చేసే మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి స్వీట్లు పంచి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ :మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా విభాగాన్ని ప్రారంభించి మహిళా వైద్యులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్‌ఎంపీపీ కట్కూరి వెంకటేశం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, పందుల రాములు, పందుల పాండు, యాదయ్య, పందుల కృష్ణ పాల్గొన్నారు.

దామరచర్ల : మండలకేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్‌తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు, కార్మికులకు పూలమాలలేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వినోద్‌నాయక్,సీనియర్ నాయకులు పాపానాయక్, సీఐటీయూ నాయకులు దయానంద్, సుభాని, మహిళాసంఘం నాయకురాలు కరిమా, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తల్లిదండ్రులు అమ్మాయిలు అబ్బాయిలు అనే వ్యత్యాసాన్ని విడనాడి స్త్రీ పురుష భేదం లేకుండా ఇద్దరికి సమాన అవకాశాలు సమాన విద్యను అందించినప్పుడే ఈ సమాజంలో స్త్రీ పురుష వ్యత్యాసాలు తొలగి సమాజంలో లింగ సమానత్వం సిద్ధింపబడుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవనజ్యోతి అన్నారు. బుధవారం స్థానిక మిర్యాలగూడ లోని నారాయణ జూనియర్ కళాశాలలో నల్లగొండ జిల్లా గైనకాలజీ సొసైటీ మిర్యాలగూడ శాఖ మరియు ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వయో లెన్స్ అగెనెస్ట్ విమెన్ ప్రోగ్రాంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక్‌రెడ్డి, ప్రజాసైన్స్ వేదిక నాయకులు జె.కొండల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అధ్యాపకులు ఉపేందర్‌రెడ్డి,యాదయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని శ్రీనివాసనగర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్యం శిక్షణ తీసుకుంటున్న చిన్నారులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. బెస్ట్ ఎస్‌హెచ్‌జి అవార్డ్,బెస్ట్ ఏకో ఫ్రెండ్లీ హోమ్ అవార్డ్,బెస్ట్ స్టూడెంట్ అవార్డ్ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందజేశారు.డ్రా తీసి 10 మంది మహిళలకు చీరలు బహుమతిగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణచౌదరి (బాబి),ఎంపీటీసీ సుజాత, ఉపసర్పంచ్ అచ్యుత్,వార్డ్ సభ్యులు,కార్యదర్శి అనిత,అన్ని శాఖల మహిళ ఉద్యోగులు, ,గ్రామ మహిళలు అందరూ పాల్గొన్నారు.

మహిళల రక్షణ, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ భరోసా కల్పిస్తోందని మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా బంధుగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పురపాలక సంఘం కార్యాలయంలో ఈనెల 14 వరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ కట్ చేసిన తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.అనంతరం పలువురు మహిళామణులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తిరునగర్ నాగలక్ష్మీ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఉదయ్‌భాస్కర్, ఖాదర్, ఇలియాస్ పాల్గొన్నారు.

అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో మాజీ శాసనసభ్యులు రేపాల శ్రీనివాస్ వారి అమ్మ నాయన చేతుల మీదుగా మిర్యాలగూడ పట్టణంలో పలు వీధులలో ఎండలకు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బంది పడుతున్న మహిళలను ఎండ వేడిమి తాటికి ఇబ్బందులు పడుతున్న మహిళలకు గొడుగులను పంపిణీ చేశారు.రాగ్యానాయక్ విగ్రహం దగ్గర నుండి ఎన్టీఆర్ విగ్రహం అంబేద్కర్ విగ్రహం, జ్యోతిరావు పూలే విగ్రహం, ఇందిరాగాంధీ విగ్రహం గాంధీ విగ్రహం, చాకలి ఐలమ్మ విగ్రహం, కొండ లక్ష్మణ్ బాపూజీ, విగ్రహం మసీదులు చర్చిలు ఆంజనేయస్వామి , శివాలయం వెంకటేశ్వర స్వామి, కనకదుర్గమ్మ గుడి లల్లో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆఫీస్ నందు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మహిళలకు గొడుగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్, నాగేశ్వరరావు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మహిళలు ఆత్మ స్థైర్యంతో ముందుకు వెళ్లి అనుకున్నది సాధించాలని మిర్యాలగూడ పట్టణ టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక అరోరా జూనియర్ కళాశాలలో బీసీ మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్,సైదమ్మ కల్పనా నాగమణి రాజకుమార్, డాక్టర్ స్పందన డాక్టర్ సుష్మ, అరోరా కాలేజీ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సుష్మ, డాక్టర్ స్పందలను శాలువా, పూలదండ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయవిహార్‌లో నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సాగర్ సర్కిల్ సీఐ నాగరాజు,డీఆర్‌డీఏ పీడీ కాళిందిని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా కౌన్సిలర్లకు,అంగన్వాడీ టీచర్లకు,డ్వాక్రా సంఘ మహిళలకు, వివిధ హోదాలలో ఉన్న మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్‌చైర్‌పర్సన్ అనూషశరత్‌రెడ్డి,వైస్‌చైర్మెన్ మంద రఘువీర్,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,నాగ శిరీష మోహన్‌నాయక్,ఆదాసు నాగరాణి,రమేష్ జి,నాయకులు మోహన్ నాయక్,శరత్‌రెడ్డి మరియు మహిళలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్,జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ లు మహిళ ప్రజా ప్రతినిధులను, మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.తదనంతరం వైస్‌ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి గోపీనాథ్ మహిళా ఉద్యోగులకు చీరలను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, డాక్టర్ ఉపేందర్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, సర్పంచులు కొత్త మర్రెడ్డి,నాగేంద్ర,ప్రియాంక,ఎంపీటీసీలు బాలు, కుర్రకాంతికృష్ణకాంత్, ఎంపీఓ లలిత సుబ్బారెడ్డి, ఏపీఎం ఝాన్సీ,సీసీ విజయకుమారి, కూరాకుల గోపీనాథ్,పోలు నాగార్జున పాల్గొన్నారు.

పెద్దవూర : మహిళా సాధికారత సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ ప్రధానోపాధ్యాయులు మారం రవీందర్అన్నారు.మండలంలోని పెద్దగూడెం ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మధ్యాహ్న భోజనఏజెన్సీ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలు ముగ్గుల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం రేపాల అశోక్,గౌసిద్దీన్,గుంటక రమణారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: దామరచర్ల రైతు వేదికలో మహిళాదినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిని,జెడ్పీటీసీ లలిత, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీసీఎంఎస్ వైస్‌చైర్మెన్ నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరకోటిరెడ్డి, ఏపీఎం దిలీప్‌కుమార్, పల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పలేటి వినోద్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు గండు నాగేంద్రబాబు, మండల కోశాధికారి పేరుమళ్ల రాంబాబు, నాయకులు గిరి,వెంకటయ్య,కొండల్, వంశీ, కోటేష్, రమేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఈ సమాజంలో మహిళలు లేనిదే మానవులకు జన్మ లేదని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీపీ కార్యాలయం నందు వివిధ గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులకు, మహిళలకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, రాజు, మహిళా ప్రజాప్రతినిధులు రాణి, జాగటి సుమలత, ఉపసర్పంచ్ సురేష్, మహేందర్, ఖదీర్, సేవ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ జాతర

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంలో వెలిసిన శ్రీలక్ష్మీ తిరుచ పతమ్మ జాతరను రెండు రోజుల నుండి భక్తులు ఘనంగా నిర్వహించారు.సోమవారం అమ్మవారి కళ్యాణంతో పాటు మంగళవారం గ్రామస్తులతో పాటు పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు చెల్లించి మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, సామచిన్న వెంకటరెడ్డి, రామాచారి, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మెట్టు అలివేలునారాయణరెడ్డి, ఎంపీటీసీ విద్యావతి, భక్తులు పాల్గొన్నారు.

మాదిగల ప్రధాన శత్రువు బీజేపీ

నల్లగొండ :ఎస్సీల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ, ఎమ్మెస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. కోదాడ నుంచి చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్ర తొమ్మిదవ రోజు బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు 28 ఏళ్లగా మద్దతు తెలిపిన బీజేపీ ప్రస్తుతం దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉండి కూడా పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా మోసం చేస్తోందన్నారు. ఎన్నో బిల్లులను పార్లమెంట్ ఆమోదించుకుంటున్న బీజేపీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 1996లో తిరుపతిలో, 2014లో భద్రాచలంలో ఎస్సీ వర్గీకరణపై బీజేపీ తీర్మానం చేసి ఇప్పుడు విస్మరించడమంటే నమ్మించి ద్రోహం చేయడమేనన్నారు.కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర జిల్లా ఇంచార్జి మామిడి కరుణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, గ్యార శ్రీనివాస్, కత్తుల సన్నీ, కొండేటి గోపి, తరి కొండల్, మామిడి వెంకటేష్,ఎమ్మెస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కొమిరే స్వామి, నలగొండ మండల ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, పట్టణ నాయకులు బొజ్జ నాగరాజు, మల్లేపల్లి రాంబాబు, జీడిమెడ్ల రమేష్, బొజ్జ నవీన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

రవీందర్ గౌడ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - భువనగిరి

బీజేపీ యువ మోర్చా ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు పొనుగంటి రవీందర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీయాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్ సుందర్ రావు స్థానిక ఏరియాసుపత్రిలో రవీందర్ గౌడ్ పార్ధీవదేహాన్ని సందర్శించారు. వారి స్వగ్రామమైన ఆత్మకూరు మండలం తుక్కాపూర్ గ్రామంలో అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ , సుధగాని హరిశంకర్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ,జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్,రాష్ట్ర నాయకులు ఏసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి పాల్గొన్నారు

సాలమ్మ దశ దినకర్మ

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో నక్కల సాలమ్మ దశ దినకర్మ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బుధవారం పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,తంగెళ్లపల్లి రవి కుమార్, నక్కల లక్ష్మినారాయణ, నక్కల మల్లేశ్వర్,అడ్వకేట్ నక్కల రామకృష్ణ ,ఎవి కిరణ్, రచ్చ శ్రీనివాస్. ఎడ్ల రాజేందర్.భువనగిరి నాయవాదుల పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో బుధవారం 12వ వార్డుకు చెందిన ఆలేటి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య పరామర్శించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో పత్తి వెంకటేష్, ఆలేటి కిషన్, చిమి శివమాలు ఉన్నారు.

కరపత్రాలు విడుదల

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ గోరంతర రామచంద్రారెడ్డి 26వ వర్ధంతి జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రైతు సంఘం తెడ్డు ఆంజనేయులు, సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం

నవతెలంగాణ -భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం చెందినందుకు,భువనగిరి పురపాలక సంఘంలో బడ్జెట్ సమావేశంలో మెజార్టీ మహిళ కౌన్సిలర్లు అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోనందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను భువనగిరి మున్సిపల్ ప్రతిపక్ష కౌన్సిలర్లు బుధవారం బహిష్కరించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యానర్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,పీసీసీ డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మహిళలకు రక్షణ కరువైందన్నారు. లైంగికదాడులు, హత్యలు, ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. అప్రజాస్వామికంగా మహిళలకు రక్షణ కల్పించకుండా విఫలమై నేడు మహిళా దినోత్సవం పెరుతో సన్మానాలు చేస్తున్నారన్నారు. కౌన్సిలర్లు పడిగెల రేణుక, నల్లమాస సుమ, తంగళ్ళపల్లి శ్రీవాణి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం హస్యపదమన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు జనగాం కవిత కోళ్ల దుర్గాభవాని నజీమా నస్రిన్ పచ్చళ్ళ హేమలత వడిచర్ల లక్ష్మి నాయకులు 24వ వార్డు కౌన్సిలర్ రత్నపురం బలరాం 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ 28వ వార్డు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,నల్లమాస వెంకటేష్, జనగాం నరసింహ చారి, కోళ్ల గంగాధర్ సలావుద్దీన్, బట్టు రామచంద్రయ్య, పిట్టల బాలరాజ్, డాకూరి ప్రకాష్, తాడూరి నరసింహ, తాళ్ల పల్లి శ్రీలత పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రొటోకాల్ రగడ

- **ఫ్లెక్సీలో ఎంపీ ఫొటో పెట్టలేదని కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం**
- **అధికారులు తేరుకొని ఫొటో అతికింపు**



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రభుత్వ కార్యక్రమాలు సైతం రాజకీయంగా మారిపోతున్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయంగా తమ ఎదుగుదలకు మలుచుకునేందుకు ప్రజాప్రతినిధులు ఎత్తుగడలు వేస్తున్న క్రమంలో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భారీగా మండలంలో ఉన్న మహిళా సమ భావనసంఘ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు ఉద్యోగులకు సమావేశపరిచి వేడుకలు జరుగుతున్న వేళ స్టేజిపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో అధికార ప్రతిపక్ష పార్టీల్లో ప్రొటోకాల్ రగడ నెలకొంది.

మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో స్టేజ్ పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫొటో ను, స్థానిక ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి ఫొటోను లేకుండానే ఏర్పాటు చేశారు. దీంతో కాంగ్రెస్ సర్పంచులు ఎంపీటీసీలు అక్కడున్న అధికారులను ఇది ప్రభుత్వ కార్యక్రమం లేక పార్టీ కార్యక్రమమా పార్టీ కార్యక్రమం అయితే అధికారులు ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించారు

.ఫ్లెక్సీలో ఎంపీపీ ఫొటో పెట్టకుండా ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంపీ (రాజ్యసభ)బడుగు లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ ఫొటోలు మాత్రమే ఫ్లెక్సీలో ఉన్నాయి. స్థానికంగా అధికార పార్టీకి చెందిన మండల పరిషత్ అధ్యక్షునిగా ఉన్న సూది రెడ్డి నరేందర్ రెడ్డి ఫొటోను ఏర్పాటు చేయకపోవడాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు, అధికారులను నిలదీశారు. రాజకీయంగా ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి కి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కు దూరం ఏర్పడుతుందని వినిపిస్తున్న క్రమంలో ఫ్లెక్సీలో ఫొటో పెట్టకపోవడం చర్చనీయంగా మారింది.

.ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫొటో ఫ్లెక్సీలో పెట్టలేదని. కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పెట్టకపోవడాన్ని కాంగ్రెస్ సర్పంచ్ ఎంపీటీసీలు, పాశం శ్రీనివాస్ రెడ్డి మాదాసు చంద్రశేఖర్ నూకల శంకర్ మల్లేష్ అధికారులను నిలదీశారు. సమాధానం చెప్పలేక అధికారులు దాటువేశారు.

అధికారులు తేరుకొని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫొటో అతికింపు..

మహిళా వేడుకల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోటో ను పెట్టకపోవడాన్ని తప్పు పట్టిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిరసనతో తేరుకున్న అధికారులు అప్పటికప్పుడు ఎంపీకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫొటోను తయారు చేయించి ఫ్లెక్సీ పై అతికించారు.. దీంతో కాంగ్రెస్ వర్గీయులు శాంతించారు.

అన్నం కోసం మహిళల అవస్థలు..

అంతర్జాతీయ మహిళా వేడుకల కోసం అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు ఎవరికి వారే మహిళల్ని మండల కేంద్రానికి వచ్చే విధంగా చైతన్య పరచడంతో, ముందస్తుగా అనుకున్న సంఖ్య కంటే ఎక్కువగా హాజరయ్యారు. వారికోసం భోజనాలను సిద్ధం చేసేందుకు ప్రజా ప్రతినిధులు హడావుడి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది సమావేశం అనుకున్న సమయం కంటే ఆలస్యంగా జరగడంతో అక్కడికి వచ్చిన మహిళలకు అందరికీ సరిపడా భోజనాలు అందకపోవడంతో అవస్థలు పడ్డారు.

మహిళలకు ఎనిమిది రకాల పరీక్షలు

నవతెలంగాణ- నల్గొండ

తల్లీ ఆరోగ్యం జాగ్రత్త', 'చెల్లీ దవాఖానకు వెళ్లిరా', అక్కా వైద్య పరీక్షలు చేయించుకో?' అంటూ మహిళలకు గుర్తు చేసేవారెవరు? ఆ బాధ్యత తెలంగాణ సర్కారు తీసుకున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. ఇదే ఆరోగ్య మహిళ. ఓ అన్న కానుక.. ఓ కొడుకు అండ,. ఓ తండ్రి భరోసా.. ఓ తాత కట్నం. ఓ మేనమామ నజరానా..రక్త పరీక్ష నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు.. మొత్తం ఎనిమిది వ్యాధి నిర్ధారణ పరీక్షలు. తొలి దశలో వంద ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించి పన్నెండు వందల కేంద్రాలకు విస్తరించనుంది తెలంగాణ సర్కారు. .

మధుమేహం, అధిక రక్తపోటు, రక్తహీనత పరీక్షలు....

మధుమేమం, అధిక రక్తపోటు, రక్తహీతన వంటివి మహిళల ప్రధాన శత్రువులు. అందులోనూ బీపీ, ఎనీమియా ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. రక్తంలో తగినన్ని ఎర్ర రక్తకణాలు లేని పరిస్థితే.. రక్తహీనత. ఎనీమియా వల్ల కళ్లు, నరాల సమస్యలు తలెత్తుతాయి. డయాబెటిస్ రోగుల్లో కిడ్నీ, గుండె, ధమనుల వ్యాధులు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే శరీరంలో తగినన్ని ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఎందుకంటే రక్త హీనత, కిడ్నీల పనితీరు ఒకదానినొకటి ప్రభావితం చేస్తాయి. మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం, అలసట, బలహీనత, శ్వాస ఆడకపోవడం, తలతిరగడం, తలనొప్పి, చర్మం పాలిపోవడం, ఛాతీలో నొప్పి, చేతులు, కాళ్లు చల్లబడటం, శరీర ఉష్ణోగ్రత తగ్గడం, గుండె వేగం పెరగడం మొదలైనవి.. ఎనీమియా లక్షణాలు. అవసరాన్ని బట్టి చక్కెర స్థాయిలు, రక్తపోటు, ఐరన్ కొరత, కిడ్నీల వైఫల్యం, విటమిన్ల లోపం, ఎముక మూలుగ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి వివిధ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. బీన్స్, కాయధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చేపలు, ఎండు ఫలాలు, రక్తహీనతను నివారించడంలో సాయపడతాయి.

మహమ్మారికి అడ్డుకట్ట
క్యాన్సర్ పరీక్షలు...

మనిషిని కుంగదీసి, కుటుంబాన్ని బాధపెట్టి.. ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసే రాకాసి వ్యాధి.. క్యాన్సర్. భారతీయ మహిళలు ఎక్కువగా రొమ్ము, ఊపిరితిత్తులు, గర్భాశయ ముఖద్వారం, నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు. పొగాకు, మద్యం దురలవాటు, అనారోగ్యకరమైన ఆహారం, జీవనశైలి లోపాలు, ఆరోగ్య చైతన్యం లేకపోవడం. తదితర కారణాల వల్ల మహిళలు ఇట్టే క్యాన్సర్ కోరలకు చిక్కుకుంటున్నారు. సకాలంలో రోగ నిర్ధారణ జరిగితే, ఉత్తమ వైద్యం అందితే క్యాన్సర్ రోగుల ప్రాణాలు కాపాడవచ్చు. ఎమ్ఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్.. తదితర పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను గుర్తిస్తారు. రోగి పరిస్థితిని బట్టి నాణ్యమైన చికిత్స అందిస్తారు.

'బల' పరీక్షలు...

థైరాయిడ్ పరీక్షలు, సూక్ష్మపోషకాల గుర్తింపు, అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం, విటమిన్-బి12, డి పరీక్షలు.థైరాయిడ్ థైరాయిడ్.. సీతాకోకచిలుక ఆకారంలో గొంతు దగ్గర ఉండే గ్రంథి. పురుషులతో పోలిస్తే థైరాయిడ్ సమస్యలు స్త్రీలలోనే ఎక్కువ. అయోడిన్ లోపం, ఇతర నాడులకు సంబంధించిన రుగ్మతల (ఆటోఇమ్యూన్ డిసీజెస్) వల్ల ఇవి తలెత్తుతాయి. దీంతో నెలసరి ఇబ్బందులు మొదలవుతాయి. ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, శరీరం- మనసును ఆరోగ్యంగా ఉంచుకోవడం.. థైరాయిడ్‌ను భద్రంగా ఉంచుకునే మార్గాలు. థైరాయిడ్ ఫంక్షనింగ్ టెస్ట్ ద్వారా ఈ వ్యవస్థ పనితీరును అంచనా వేస్తారు. .విటమిన్-డి దీనినే సూర్యరశ్మి విటమిన్ అనీ అంటారు. వెంట్రుకలు, ఎముకల ఆరోగ్యంలో, హార్మోన్ల సమతౌల్యంలో, సంతాన సాఫల్యంలో విటమిన్-డి పాత్ర కీలకం. కండరాల బలహీనత, ఎముకల క్షయం విటమిన్-డి లోపానికి సంకేతాలు. ఫలితంగా క్యాల్షియం లోపించి ఎముకల్లో పగుళ్లు వస్తాయి. చేపలు, గుడ్ల పచ్చసొన, ఉదయపు ఎండ విటమిన్-డి లోపాన్ని నివారిస్తాయి.



విటమిన్-బి12 నాడీ వ్యవస్థ సక్రమంగా పని చేయాలన్నా, ఎర్ర రక్త కణాలు సమృద్ధిగా ఉండాలన్నా విటమిన్-బి12 అవసరం. జంతువుల ఉత్పత్తులలో ఇది సహజంగా లభ్యమవుతుంది. శాకాహారులు విటమిన్-బి12 సప్లిమెంట్లు తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ ప్రొఫైల్ టెస్ట్ ద్వారా సమస్య తీవ్రతను గ్రహించవచ్చు. ప్రొటీన్లు కండరాల నిర్మాణంలో ప్రధానపాత్ర పోషిస్తాయి. శరీరం పనితీరు సాఫీగా జరగడానికి తగిన మోతాదులో ప్రొటీన్లు అవసరం. కంప్లీట్ బ్లడ్ టెస్ట్ ద్వారా హిమోగ్లోబిన్ స్థాయిని, రక్తంలో ఐరన్ శాతాన్ని తెలుసుకోవచ్చు.

మెనోపాజ్ పరీక్షలు, అవగాహన, చికిత్స

మెనోపాజ్ నడివయసు మహిళలను ఉక్కిరి బిక్కిరి చేసే సంక్షోభం. 45-55 ఏండ్లలో మొదలై రుతుచక్రం ఆగిపోవడంతో ముగిసిపోతుంది. దాంతోపాటే అండాశయంలో అండాల ఉత్పత్తి నిలిచిపోతుంది. స్త్రీలలో నెలసరికి కారణమయ్యే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు కూడా తక్కువ మొత్తంలో విడుదలవుతాయి. నెలసరి క్రమం తప్పడం, రాత్రిపూట చెమటలు, ఉద్వేగాలలో మార్పులు, నిద్రలో సమస్యలు, జననాంగ, మూత్రాశయ రుగ్మతలు, మగత, చర్మం పొడిబారడం, కీళ్లనొప్పులు, జుట్టు పలుచ బడటం, మతిమరుపు, లైంగిక ఆసక్తిలో మార్పులు.. మెనోపాజ్ లక్షణాలు. ఈ దశలో సమతులాహారం, వ్యాయామం ముఖ్యం. క్యాల్షియం, విటమిన్-డి శరీరానికి తగినంత లభించేలా చూసుకోవాలి. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ, కౌన్సెలింగ్ తదితర మార్గాల్లో ఈ నడివయసు అలజడిని నివారిస్తారు. కౌన్సెలింగ్‌తో అవగాహన కల్పిస్తారు.

మాతృత్వానికి శత్రువులు....
నెలసరి రుగ్మతలు-సంతానలేమి పరీక్షలు

సురక్షితమైన, ఆరోగ్యకరమైన నెలసరి మహిళ ప్రాథమిక హక్కు. ఈ సమయంలో ఆమెకు పరిశుభ్రమైన నీరు, సౌకర్యవంతమైన ప్యాడ్స్ అందుబాటులో ఉండాలి. పేదరికం, పౌష్టికాహారలోపం వల్ల చాలామంది నెలసరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మానసిక సమస్యలు కూడా ప్రధాన శత్రువులే. పెల్విక్ అల్ట్రాసౌండ్, ఎండోమెట్రికల్ బయాప్సీ.. తదితర పరీక్షలతో నెలసరి సమస్యలను నిర్ధారించవచ్చు. సంతానలేమి మరో తీవ్ర సంక్షోభం. భారతీయ దంపతుల్లో 15 శాతం మంది వంధ్యత్వాన్ని ఎదుర్కొంటున్నారని అంచనా. ఆధునిక జీవనశైలిలోని ఒత్తిడి, ఊబకాయం, ఆలస్య వివాహాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అండాల సంఖ్య తక్కువగా ఉండటం, పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్, ఫాలోపియన్ ట్యూబుల్లో అవరోధాలు, ఫైబ్రాయిడ్స్, ఎండోమెట్రియల్ పాలిప్స్ మొదలైనవి సంతాన సఫలతకు ప్రధాన అవరోధాలు. సమస్య మూలాల్ని తెలుసుకోవడానికి అవసరమైతే అల్ట్రాసౌండ్ టెస్టులు చేస్తారు.

దాంపత్య దీపం...
లైంగిక ఆరోగ్యంపై అవగాహన

మహిళకు లైంగిక వ్యాధులపై అవగాహన తక్కువ. ఏవైనా ఇబ్బందులు ఎదురైనా మనసులోనే కుమిలిపోతుందే తప్పించి జీవిత భాగస్వామితోనో, వైద్యులతోనో చర్చించదు. ఆ నిశ్శబ్దాన్ని ఛేదించాలన్నది ప్రభుత్వ ఆశయం. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), హెపటైటిస్ -ఎ, హైపటైటిస్-బి (హెచ్‌బీవీ), హైచ్ఐవీ తదితర రోగాల పట్ల కూడా అవగాహన కలిగించాలన్నది సర్కారు నిర్ణయం.

ఆరోగ్య యోగం...
వ్యాయామం- యోగా-వెయిట్‌లాస్‌పై అవగాహన

సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో మేలుచేస్తుంది. బరువు, ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బుల ముప్పునకు కారణం అధిక బరువే. వీటిని నివారించుకోవాలంటే ఆహారం విషయంలో శ్రద్ధగా ఉండాలి. క్రమంతప్పని వ్యాయామం బరువును తగ్గించడమే కాదు, భావోద్వేగాలనూ అదుపు చేస్తుంది. ఎముకలను బలోపేతం చేస్తుంది. ఎన్నో రోగాల నుంచి కాపాడుతుంది. యోగా, ధ్యానం కూడా ఆ ప్రయత్నంలో ఉపకరిస్తాయి. శిశు ఆసనం, మాలాసనం, వికాసాసనం, ఉత్కటకోణాసనం, నావాసనం, కపోతాసనం మొదలైనవి మహిళలకు ఎంతో ఉపకరిస్తాయని యోగాచార్యులు చెబుతారు. మొత్తంగా యోగా, వ్యాయామం, ఊబకాయ నియంత్రణ గురించి మహిళల్లో చైతన్యం కలిగించాలన్నది సర్కారు ఆలోచన. ఆ దిశగా ఇది తొలి అడుగు.